నమస్తే తెలంగాణ

సంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 30.3⁰
కనిష్ఠం 12.8⁰

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntsangareddy.com పేజీలు : 16



16

అంధుల ప్రదాత

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

అంధులను చిన్నచూపు చూడొద్దని జడ్పీ చైర్ పర్సన్ రాజమణి మురళీయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ నుంచి జిల్లా కేంద్ర గ్రంథాలయం వరకు ర్యాలీ నిర్వహించి లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

- సంగారెడ్డి టౌన్

- యాసంగికి సింగూరు నుంచి సాగునీరు
- సింగూరు కింద 37,500 ఎకరాలు, ఘణపురం ఆనకట్టు కింద 23,125 ఎకరాలకు
- విడుతల వారీగా నీటి విడుదలకు ఏర్పాట్లు
- నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారుల విజ్ఞప్తి
- ఆరుతడి పంటల సాగుమేలని సూచన
- ఘణపురానికి నీటి విడుదల షురూ...

11



పొదుపే మంత్రం



రైతుల సంక్షేమమే ధ్యేయంగా సింగూరు ప్రాజెక్టు నుంచి సాగునీరందిస్తున్నది సర్కారు.

పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు నుంచి ఈ యాసంగికి అందోల్ నియోజకవర్గంలో 37,500 ఎకరాలకు, మెదక్ జిల్లా ఘణపురం ఆయకట్టు కింద 23,125 ఎకరాలకు సాగునీరందించనున్నారు. అందోల్‌కు బుధవారం స్థానిక ఎమ్మెల్యే బాబూమోహన్ నీటిని విడుదల చేయగా గురువారం ఘనపురానికి 0.35 టీఎంసీల నీటిని విడుదల చేశారు అధికారులు. కాగా వారం విడిచి వారం పంట చేతికందే వరకు నీటి విడుదలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 29.9 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులో ప్రస్తుతం 15 టీఎంసీల వరకు నీరున్నది. ప్రాజెక్టు నుంచి అందోల్ నియోజకవర్గానికి 2 టీఎంసీలు, ఘణపురం ఆయకట్టుకు 2.4 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుని తమ పంటలను కాపాడుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరుతున్నారు. ఆరుతడి పంటలు సాగుచేసుకోవాలని నీటిపారుదల శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ఈ పద్మారావు కోరారు.

- సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి

కంచె చేను మేసింది..!

- బీట్ ఆఫీసర్ ముసుగులో అక్రమంగా కలప దందా
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు
- ఆటో, టేకు కలప అటవీ అధికారులకు అప్పగింత
- బీట్ అధికారి సహా మరొకరిపై కేసు నమోదు

3





'సౌండ్' చేయొద్దు..!

- శబ్దకాలుష్యానికి పోలీసుల చెక్
- ఫేస్‌బుక్‌లో స్థానికుడి ఫిర్యాదుకు స్పందించిన ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి
- సీఐ సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ
- మితిమీరిన శబ్దం చేసే వాహనాల సైలెన్సర్లు తొలిగింపు

3

రైతుల శ్రేయస్సే లక్ష్యం

- అసైన్డ్ భూములకు పరిహారం.. చారిత్రాత్మకం
- 68 మంది రైతులకు రూ.22.5కోట్లు చెల్లించిన ప్రభుత్వం
- ఎకరాకు రూ.45లక్షలు పరిహారం...
- ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

3





నగర పంచాయతీలో అభివృద్ధి చేపట్టండి

- రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులకు వినతి పత్రాలు సమర్పణ
- ఈ నెల 15లోగా ప్రారంభంకాకపోతే నిరసన చేపడతాం
- కాలనీల్లో పర్యటించలేకపోతున్నాం : చైర్‌పర్సన్ ఎస్.కవిత సురేందర్‌గౌడ్



రాష్ట్ర మున్సిపల్ శాఖ చీఫ్ ఇంజినీర్ ధన్‌సింగ్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న దృశ్యం

అందోల్, (నమస్తే తెలంగాణ) : అందోలు – జోగిపేట నగర పంచాయతీగా ఏర్పాడి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి పనులు జరగడం లేదని, వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించాలని కోరుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ కార్యాలయంలో నగర పంచాయతీ పాలకవర్గం సభ్యులు వినతి పత్రాన్ని సమర్పించారు. గురువారం జోగిపేటలోని నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ అంబదాస్, హైదరాబాద్‌లోని రాష్ట్ర మున్సిపల్‌శాఖ కార్యాలయంలో సీడీఎంఏ శ్రీదేవికి, చీఫ్ ఇంజినీర్ ధన్‌సింగ్‌లకు వేర్వురుగా వినతి పత్రాలను అందజేశారు. అందోలు–జోగిపేట నగర పంచాయతీలో అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 7కోట్ల నిధులు ఉన్నప్పటికీ ఒక్క పనిని కూడా చేపట్టలేదన్నారు. అభివృద్ధి పనులను చేపట్టేందుకు నిర్వహించిన టెండర్లను దక్కించుకున్న కాంట్రాక్టర్‌తో అగ్రిమెంట్ కూడా పూర్తయ్యిందని, కానీ ఏఈ మహేష్ మార్కింగ్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. మార్కింగ్ ఇవ్వకుండా పనులను ఏలా జరిపిస్తామని కాంట్రాక్టర్ చెబుతున్నారన్నారు. ఈ విషయంపై ఏఈని ప్రశ్నించగా పట్టణంలో మిషన్ భగీరథ పనులు పూర్తయితేనే మార్కింగ్ ఇస్తామని చెబుతున్నారని, మిషన్ భగీరథ పనులకు సంబంధంలేని పనులకైనా మార్కింగ్ ఇవ్వాలని ఆదేశిస్తే, పొంతన లేని సమాధానాలు చెబుతున్నారన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన తాము కాలనీల్లో పర్యటించలేని పరిస్థితి నెలకొందన్నారు. కాలనీల్లో మైనర్ సమస్యలను సైతం పరిష్కరించలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు పనులు ప్రారంభంకాకపోతే ప్రజల సహకారంతో రోడ్లపై బైఠాయించి, నిరసన కార్యక్రమాలను చేపడతామని వారు అధికారులకు వివరించారు. చైర్‌పర్సన్ ఎస్.కవిత సురేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్‌లు తుపాకుల సునీల్‌కుమార్, ప్రదీప్‌గౌడ్, నాయకులు ఎస్.సురేందర్‌గౌడ్, లక్ష్మినారాయణ ఉన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

మునిపల్లి : విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మునిపల్లి ఎంపీపీ పట్లోళ్ల ఈశ్వరమ్మ పాటిల్ అన్నారు. గురువారం మునిపల్లి మండల టీటీయూ మండల నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా పాఠాలు బోధించి ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మక్తక్యాసారం ఎంపీటీసీ శివచంద్రకుమార్ పాటిల్, టీటీయూ మండల అధ్యక్షకుడు పోల మనోహర్, ప్రధాన కార్యదర్శి ప్రవీన్‌కుమార్, టీటీయూ జిల్లా నాయకులు భుజంగం, సాయిబాబ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

మునిపల్లి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మునిపల్లి విద్యాధికారి దశరథ్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని మల్లికార్జునపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలకు రావడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా సరే సహించేదిలేదన్నారు. అదే విధంగా పాఠశాలలో విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టలన్నారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాయికోడ్ : టీటీఎఫ్ (తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్) నూతన సంవత్సర 2018క్యాలెండర్‌ను టీటీఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రతినిధి రాంచందర్ భీం వంశీ గురువారం రాయికోడ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంచందర్ భీం వంశీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి బలోపేతం చేయడం కోసం టీటీఎఫ్ కృషి చేస్తుందన్నారు.

రోగులకు వైద్యపరీక్షలు

హత్నూర : హత్నూర మండలం చింతల్‌చెరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని పలుగ్రామాల రోగులకు గురువారం పలురకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. గురువారం ఆరోగ్యకేంద్రంలో రోగులకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే విధంగా డయాబెటీస్, క్యాన్సర్‌లాంటి ధీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా రోగాలబారిన పడకుండా ఉండడం కోసం ముందస్తుగా తీసుకోవాల్సిన పలు సూచనలు తెలియజేశారు. కాగా వైద్య పరీక్షలకు హాజరైన ఎంపీడీవో ప్రమీలనాయక్ రోగులతోపాటు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లపై కేజీవీల్స్ నడిపితే వాహనాలు సీజ్

హత్నూర : రోడ్లపై కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు నడిపితే వాహనాన్ని సీజ్ చేయనున్నట్లు హత్నూర ఎస్‌ఐ రాజేశ్‌నాయక్ హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుచేసి రోడ్లు నిర్మిస్తుండగా కేజీవీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపై నడుపడంవల్ల రోడ్లు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా రోడ్లపై కాలువలుగా ఏర్పాడటంతో వాహనదారులు అదుపుతప్పి పడిపోయే అవకాశం ఉందన్నారు. కాగా ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్‌లను పొలంలోకి దింపిన తరువాతనే కేజీవీల్స్ బిగించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా కేజీవీల్స్‌తో రోడ్డుపై ట్రాక్టర్లు నడిపితే రూ. 5వేల జరిమానా విధించడంతో పాటు వాహనాన్ని సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు.

కస్తూర్బా విద్యార్థినికి తృతీయ బహుమతి

హత్నూర : మండలకేంద్రమైన హత్నూరలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని తృతీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలకు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ప్రత్యూష హాజరై కవిత్వ రచన పోటీలో పాల్గొన్నట్లు తెలిపారు. కాగా పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రత్యూష తృతీయ బహుమతి సాధించగా గురువారం ప్రిన్సిపాల్ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యూషను ఉపాధ్యాయబృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

పశువులకు వ్యాధి నివారణ వ్యాక్సిన్

అందోల్, (నమస్తే తెలంగాణ) : జోగిపేట వేటర్నరీ దవాఖాన ఆధ్వర్యంలో మండల పరిధిలోని పోసానిపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలును వేశారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జోగిపేట వీహెచ్‌వో ఓఎస్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ జోగిపేట వేటర్నరీ దవాఖాన పరిధిలోని అందోలులో 500పశువులకు, అన్నాసాగర్‌లో 400, పోసానిపేటలో 420పశువులకు ఉచితంగా వ్యాక్సిన్‌ను వేసామని, నేడు జోగిపేటలో పశువులకు వ్యాక్సిన్‌ను వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పశువులకు నోటి మీద పుండ్లు రాకుండా ఈ వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ప్రారంభమైన శివదీక్షలు

హత్నూర : హత్నూర మండలంలో గురువారం శివదీక్షలు ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివభక్తులు ముందుగా మండల దీక్షలు చేపట్టడంతో గురువారం హత్నూరలో ఆంజనేయులు గురుస్వామి ఆధ్వర్యంలో శివదీక్షా మాలాధారణ చేపట్టారు. 41 రోజులు మండలదీక్షలు, 21రోజులు అర్ధమండల దీక్షలు చేపట్టనుండగా గురువారం మొదటిరోజు మండలదీక్షలు ప్రారంభమయ్యాయి. కాగా మండల వ్యాప్తంగా 61మంది శివభక్తులు శివదీక్షలు చేపట్టినట్లు ఆంజనేయులు గురుస్వామి తెలిపారు.

శబరిమలైకు వెళ్లిన అయ్యప్పస్వాములు

అందోల్, (నమస్తే తెలంగాణ) : జోగిపేట నుంచి అయ్యప్ప స్వాములు ఇరుముడిని ధరించి శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. గురువారం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని అయ్యప్పస్వామి దేవాలయం, మాణిక్ ప్రభు మందిరం నుంచి స్వాములు వేర్వురుగా ఇరుముడిలను ధరించి పయణమయ్యారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల వద్ద అయ్యప్ప మహాపడి పూజను ఏర్పాటు చేసి, భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. 41రోజుల పాటు కఠోర దీక్షలను చేపట్టిన స్వాములకు గురుస్వాముల చేత ఇరుముడిని ధరింపజేశారు. ఆలయాల వద్ద అయ్యప్ప నామ స్మరణతో మారుమోగాయి. దేవాలయం వద్ద భక్తులకు, స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అయ్యప్పస్వాములు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో శబరిమలైకు బయలుదేరి వేళ్లారు.

ఎస్టీ, ఎస్టీ చైర్మన్‌ను కలిసిన టీఆర్ఎస్ నేతలు

పుల్కల్ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఇటీవల నియామకమైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పుల్కల్ మండల టీఆర్ఎస్ నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల టీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు రమేశ్ భస్వారాజ్, టీఆర్ఎస్‌వీ విభాగం అధ్యక్షుడు సురేశ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

ప్రభుత్వ దవాఖానలోనే మెరుగైన వైద్యం

మునిపల్లి : ప్రభుత్వ దవాఖానలోనే రోగులకు మెరుగైన వైద్యం దొరుకుతుందని మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. వినయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన మునిపల్లిలో గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ 30సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, రక్తపోటు, మదుమేహం, పక్షవాతం, క్యాన్సర్, లాంటి వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మండల వాసులకు ఎలాంటి వ్యాధి సంబంవించిన ప్రభుత్వ దవాఖానలో మాత్రమే చికిత్సలు చేయించుకోవలన్నారు. ఈ సందర్భంగా 300వందల మంది ప్రజలకు చికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి గ్రామస్తులు, మునిపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



మునిపల్లిలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సంఘాలను బలోపేతం చేయాలి

హత్నూర : స్త్రీనిధిలో భాగంగా గ్రామాల్లో కొనసాగుతున్న డ్వాక్రా గ్రూపు సంఘాలను బలోపేతం చేయాలని స్త్రీనిధి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యాదయ్య సూచించారు. గురువారం మండల కేంద్రమైన హత్నూర స్త్రీనిధి కార్యాలయంలో సిబ్బందిచే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు మహిళా సంఘాల సభ్యులచే నెలనెలా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా గ్రూపు సభ్యులు స్త్రీనిధి, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించే విధంగా కృషి చేయాలన్నారు. అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళ చదవడం, రాయడం నేర్చుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా గ్రామాల్లో ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీజీఎం బాల్‌రాజ్, ఏపీఎం యాదయ్య, సీసీలు మహేశ్, మేహరున్నీసా, కల్పన, నాగరాణి, సావిత్రి, వీవోఏలు పాల్గొన్నారు.

అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదు..



అంధ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

రాయికోడ్ : అంగవైకల్యం శరీరానికే కాని మనస్సుకు కాదని నిరూపించి అందరిలాగా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అంధ ఉపాధ్యాయు డు సిహెచ్. రమేశ్‌ను ఘనంగా సన్మానించారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను జిల్లా యువజన సం ఘాల ఉపాధ్యక్షుడు ఇందూర్ క్రిష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంధులు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అంగవైకల్యం గల వారిని వివాహం చేసుకుంటే ప్రభుత్వం లక్ష రూపాయాలను అందించడం జరుగుతుందన్నారు. అంధులకు ప్రత్యేకించి ప్రభుత్వం ప్రతినెల 1500 రూపాయల చొప్పున పింఛను అందించడం జరుగుతుందన్నారు. అంధ ఉపాధ్యాయుడు రమేశ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలదండలు వేశారు. ఈ సమావేశంలో హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు రవీందర్, రాములు జేరాజు ఉన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

వట్‌పల్లి : మండల పరిధిలోని మర్వెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం లూయిస్‌బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలాలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధ విద్యార్థుల కోసం లూయిస్‌బ్రెయిలీ చేసిన సేవలు కొనియాడారు. అనంతరం పాఠశాల అంధ ఉపాధ్యాయుడు లవకుశంతో పాటు గడిపెద్దాపూర్‌కు చెందిన బ్రహ్మాచారి, బిజిల్లీపూర్‌కు చెందిన భూమయ్యలను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పద్మా, నవీన్‌కుమార్, ప్రశాంత్, శివకుమార్, రవీందర్, జైపాల్, లక్ష్మణ్, సురేశ్, స్వప్న, కృష్ణ, సంపత్, కవిత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నవీన్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతిలో పంటలు పండిస్తే ప్రభుత్వ ప్రోత్సాహకాలు

రాయికోడ్ : రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలు పండిస్తే వారి కుటుంబ సభ్యులకు ఎంతో మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అవినాష్‌వర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని జంబ్గి(కె) గ్రామంలో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పరంపరాగత్ కృషి వికాష్ యోజన పథకం ద్వారా గ్రామంలోని 50 మంది రైతులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరికి ఒక ఎకరానికి సరిపడే వర్మికంపోస్టు ఎరువులు, కషాయం, విత్తనాలను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

వీరు పండించిన పంటలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేసి పండించిన పంటలను తీసుకోవడం జరుగుతుందన్నారు. రసాయన ఎరువులు వేసి పంటలను విషపూరితం చేయకూడదని తెలిపారు. ఈ పథకం మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు ఉన్నారు.

రైతుల శ్రేయస్సే టీఆర్ఎస్ సర్కార్ లక్ష్యం..

- అసైన్డ్ భూములకు పరిహారం అందించడం చారిత్రాత్మకం
- 68 రైతులకు రూ.22.5కోట్లు చెల్లించిన ప్రభుత్వం
- ఎకరాకు రూ.45లక్షలు పరిహారం
- ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ఉస్మాన్‌నగర్ సర్పంచ్ కల్పనశ్రీనివాస్ దంపతులకు పరిహారం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం : రైతుల శ్రేయస్సే ఏకైక లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని ఉస్మాన్‌నగర్‌లో ఐటీ పార్క్ ఏర్పాటుకు సర్వేనంబర్ 30లోని అసైన్డ్ భూమిని ప్రభుత్వం రైతుల నుంచి తీసుకుంది. అసైన్డ్ భూమిని ప్రభుత్వ అవసరాల దృష్ట్యా రైతుల నుంచి తిరిగి తీసుకునే వెసులుబాటు ప్రభుత్వానికి ఉంటుంది. కానీ రైతులు నష్టపోవద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం వారికి పరిహారం చెల్లించి తీసుకోవాలనే మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టింది. గ్రామ రైతులతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎన్నో చర్చలు జరిపి గ్రామస్తులను ఒప్పించారు. కలెక్టర్, మంత్రులతో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు చర్చలు జరిపి ఎకరాకు రూ.45లక్షలు పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం నుంచి అంగీకారం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గురువారం తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పరిహారం చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఉస్మాన్ నగర్ గ్రామానికి చెందిన 68మంది రైతులకు రూ.22.5 కో ట్లు పరిహారం చెక్కులను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అందజేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసైన్డ్ భూములకు పరిహారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అసైన్డ్ భూములకు పరిహారం అందించిన సందర్భాలు లేవన్నారు. అసైన్డ్ భూములను ప్రభుత్వానికి అవసరమైనప్పుడు రైతుల నుంచి తిరిగి తీసుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ రైతులకు పరిహారం అందించి తీసుకుంటుందంటే రైతులపై ప్రభుత్వం ఎంత ఉదారతతో ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. గతంలో ఔటర్ రింగురోడ్డు ఏర్పడుతున్న క్రమంలో రైతులకు సంబంధించిన పట్టా భూములు రోడ్డులోకి పోతే ఎకరాకు రూ.8 నుంచి రూ.11లక్షలు మాత్రమే పరిహారం అందించారని, ఇప్పుడు అసైన్డ్ భూములకే రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.45లక్షలు అందజేయటం చారిత్రాత్మకమని తెలిపారు. టీఆర్ఎస్ సర్కార్ ప్రజా సంక్షేమం కోసమే ఆలోచిస్తు చిత్తశుద్ధితో పరిపాలన చేస్తుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఉస్మాన్‌నగర్‌లో ఐటీ పార్క్ ఏర్పడటంతో చుట్టుపక్కల గ్రామాల యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. రైతులు పరిహారం పైసలను సద్వినియోగం చేసుకుని వేరే చోట తిరిగి భూములను కొనుగోలు చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరియాదవ్, ఉస్మాన్ నగర్ సర్పంచ్ కల్పనశ్రీనివాస్, ఎంపీటీసీ నర్సింలు, మాజీ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్యాంరావు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కుమార్‌గౌడ్, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీడీవో సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 41 మందికి జైలు శిక్ష



సీఐ సంజయ్‌కుమార్

సంగారెడ్డి రూరల్ : జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రికింగ్ చేసి డ్రైవింగ్ చేస్తున్న 41 మందికి గురువారం జిల్లా ఏడీఎం కోర్టు న్యాయమూర్తి దేవిమానస ఒకటి నుంచి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించినట్లు సంగారెడ్డి ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్ తెలిపారు. పోలీస్ స్టేషన్ల వారీగా జైలు శిక్ష పడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 మందిని కోర్టులో హాజరు పర్చగా ఇందులో 5 మందికి రెండు రోజుల జైలు, 8 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికి ఒక రోజు జైలు, సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో నలుగురికి ఒక రోజు జైలు శిక్ష పడింది. అలాగే ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికి ఒక రోజు జైలు, సదాశివపేట పరిధిలో ఆరుగురిలో నలుగురికి రెండు రోజులు, ఇద్దరికి ఒక రోజు, కొండాపూర్ పరిధిలో ఐదుగురిలో ఇద్దరికి రెండు రోజుల జైలు, ముగ్గిరికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 మనందిలో నలుగురికి రెండు రోజులు, మరో నలుగురికి ఒక రోజు జైలు శిక్ష విధించారని సీఐ తెలిపారు. ఇకపై ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. వాహనదారులు డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

కంచె చేను మేసింది..!

- బీట్ ఆఫీసర్ ముసుగులో అక్రమ కలప దందా
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు
- ఆటో, టేకు కలప అటవీ అధికారులకు అప్పగింత
- బీట్ అధికారి సహా మరొకరిపై కేసు నమోదు



స్వాధీనం చేసుకున్న టేకు చెక్కలు, తరలించేందుకు వినియోగించిన ఆటో

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ : కంచే చేను మేసిన చందంగా అటవీ సంపదను సంరక్షించే అధికారి కలప అక్రమ దందాకు తెరలేపి పోలీసుల చేతికి చిక్కిన సంఘటన గురువారం నారాయణఖేడ్‌లో వెలుగు చూసింది. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఓ కార్పెంటర్ దుకాణానికి ఆటోలో తరలిస్తున్న టేకు కలపను పట్టుకుని కార్పెంటర్ యజమానిని విచారించగా ఈ బాగోతమంతా బయటపడింది. అటవీ, పోలీసు అధికారుల తెలిపిన వివరాల ప్రకారం... టేకు కలపను ఆటోలో అక్రమంగా కార్పెంటర్ దుకాణానికి తరలిస్తున్నారని అటవీశాఖ ఉన్నతాధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం స్థానిక సీఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐ నరేందర్, అటవీశాఖ రేంజ్ అధికారి గణేశ్‌లు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో బసవేశ్వరచౌక్ సమీపంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న ఓ కార్పెంటర్ దుకాణానికి ఆటోలో తరలిస్తున్న 121 టేకు చెక్కలను స్వాధీనం చేసుకుని, దుకాణం యజమాని మల్లన్నచారిని విచారించగా సదరు టేకు చెక్కలు బీట్ అధికారి శంకర్‌కు చెందినవని సమాధానమిచ్చాడు. ఈ క్రమంలోనే బీట్ అధికారి శంకర్ అక్కడికి చేరుకు ని టేకు చెక్కలకు సంబంధించి తన వద్ద పర్మిట్ ఉందని నమ్మబలకగా, అక్కడే ఉన్న అటవీ రేంజ్ అధికారి అది చెల్లదని తేల్చిచెప్పారు. అనంతరం వారు బీట్ అధికారి శంకర్ ఇంటికి చేరుకుని అక్కడా సోదాలు చేపట్టగా శంకర్ ఇంట్లోని ఓ గదిలో మరో 97 టేకు చెక్కలు బయటపడ్డాయి. అదే విధంగా ఇంట్లోని మరో గదిలో కలప నిల్వ చేసినట్లు అనుమానించిన పోలీసులు సదరు గది తాళం తీయాలని శంకర్ ను కోరగా సదరు గది అద్దెకు ఇచ్చానని, తాళం చెవి తన వద్ద లేదని పేర్కొనడంతో చేసేదేమి లేక పోలీసులు సదరు గదికి సీల్ వేశారు. అనంతరం విచారణ జరిపి బీట్ అధికారి ఎం.శంకర్, కార్పెంటర్ మల్లన్నచారిలపై కేసు నమోదు చేయడంతో పాటు స్వాధీనం చేసుకున్న మొత్తం 218 టేకు చెక్కలు, వాటిని తరలించేందుకు వినియోగించిన ఆటోను సీజ్ చేసి అటవీ అధికారులకు అప్పగించినట్లు సీఐ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. కాగా స్వాధీనం చేసుకున్న టేకు చెక్కల విలువ రూ.30,224లు ఉంటుందని స్థానిక అటవి రేంజ్ అధికారి గణేశ్ తెలిపారు. ఇదిలా ఉండగా బీట్ అధికారి శంకర్ మాత్రం పట్టుకున్న టేకు చెక్కలకు సంబంధించి తన వద్ద అనుమతి పత్రం ఉందని, డాక్టర్ అయిన తన కొడుకు నిర్మించే నర్సింగ్‌హోం కోసం టేకు చెక్క ల ను కర్ణాటకలోని ఔరాద్ నుంచి తెచ్చినట్లు ముక్తాయించడం కొసమెరుపు.

సౌండ్ చేస్తే సైలెన్సర్లు పీకేస్తారు...

- యువత ఆగడాలకు సంగారెడ్డి పోలీసుల చెక్
- 8 బుల్లెట్ వాహనాల సైలెన్సర్లు తొలగింపు
- సప్పుడు చేసే సైలెన్సర్లు ఉంటే కఠిన చర్యలు
- సీఐ సంజయ్‌కుమార్





పట్టుకున్న బుల్లెట్ వాహనాలు
మెకానిక్‌తో బుల్లెట్ వాహన సైలెన్సర్లను తొలగిస్తున్న దృశ్యం

సంగారెడ్డి రూరల్ : ప్రస్తుతం యువత ఖర్చుకు వెనకాడకుండా పెద్ద పెద్ద వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. గత కొంత కాలంగా యువకులు బుల్లెట్ వా హనాలను కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. ఇంత వరకు భాగానే ఉన్నా తమ వాహనాలకు కంపెనీ అందించిన సైలెన్సర్లను పీకి పారేసి ఎక్కువ శబ్దం వచ్చే ఇతర సైలెన్సర్లను బిగించుకుని చక్కర్లు కొడుతున్నారు. కానీ ఇప్పటి నుంచి ఇలాంటి ఆగడాలు పట్టణంలో చెల్లవు. ఎందుకంటే సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసులు కొత్తరకం చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇక మీదట పట్టణంలో ఎవరైనా తమ బైక్‌లకు సప్పుడు చేసే సైలెన్సర్లు అమర్చుకుని తిరిగితే వాటిని పోలీసులు పీకి పారేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం జిల్లా కేంద్రం సంగారెడ్డిలో మితిమీరిన శబ్దంతో ప్రయాణిస్తున్న బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఎదుట సీఐ సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. అయితే కొద్ది రోజుల క్రితం జిల్లా ఎస్పీ ఫేజ్ బుక్ పేజీలో ఓ స్థానికుడు పట్టణంలో యువకులు బుల్లెట్లకు కంపెనీ సైలెన్సర్లు తొలగించి ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లను పెట్టుకుని శబ్దకాలుష్యానికి పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి వెంటనే ఆ వాహనాలను గుర్తించి శబ్ద కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందిగా ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో వాహనాల తనిఖీలు చేపట్టిన సీఐ మొత్తం 20 బుల్లెట్ వాహనాలను పట్టుకున్నారు. ఇందులో 8 బుల్లెట్ వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు కాకుండా శబ్దకాలుష్యం చేసే సైలెన్సర్లను తొలగించడాన్ని గుర్తించారు. వెంటనే స్థానిక మెకానిక్‌ను పిలిపించి సైలెన్సర్లను తొలగించారు. ఈ సందర్భంగా సీఐ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇకపై పట్టణంలో ఎవరైనా శబ్ద కాలుష్యం కలిగించే సైలెన్సర్లను అమర్చుకుని వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా బుల్లెట్, యమహా తదితర వాహనాలకు కంపెనీ సైలెన్సర్లను తొలగించి శబ్దం చేసే సైలెన్సర్లు అమర్చుకుని తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. ఇకపై ఎవరైనా పెద్ద శబ్దం చేసే సైలెన్సర్లు అమర్చుకుని తిరిగితే వాటిని తొలగిస్తామని, ఈ ప్రక్రియ నిరంతర కొనసాగుతుందని సీఐ తెలిపారు.

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast, mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex, lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes, diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

I	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms
4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates, water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing CO_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O_2 & CO_2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II, and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium
d) Pulmonary Vein	

1) a-q,b-t,c-r,d-p
2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q
4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	**Column II**
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosuria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation, that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc
4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber, the potential on the inner side of plasma membrane would change
1) First negative, then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative, then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids, K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule, the embryo sac, and the micropyle lie at right angles to the funiculus, the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= {x/xεZ, x^2 < 30}



బి. K= {x/xεR, x^2 =1}

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......-3, -2, -1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. R= {x/x εN, x+2=2}

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. R= {x/x εN, x^2=4}

డి. పైవన్నీ

సమాధానం:డి

2. విశ్వసమితి

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, B లను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1

F = {1, -1}

n(F) = 2

4. తుల్య సమితులు

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- అంటే A, B ల మధ్య అన్యోన్య సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}

B⊂A అవుతుంది.

2. B = {2, 4, 6}, B = {2, 4, 6}

B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

A⊂A (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. ఉన్నత సమితి

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}

B⊃A, B≠A

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. A⊃B

2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}

B⊂A, B=A

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.

2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.

3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య =2^n

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1

iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

సంగారెడ్డి
ntnews.com ntsangareddy.com

భూ రికార్డుల ప్రక్షాళనతో పరిష్కారం



ఎల్లారం గ్రామంలో 1-బీ ఫారాలు అందజేస్తున్న జేసీ వాసం వెంకటేశ్వర్లు (ఫైల్)

సదాశివపేట : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళనతో భూ సమస్యలు దాదాపు పరిష్కారం అయ్యాయి. సదాశివపేట మండలం, పట్టణంలో మూడు నెలల పాటు రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై బృందాలుగా ఏర్పడి సర్వే నిర్వహించారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీలల్లో రెవెన్యూ బృందాలు రైతులను గుర్తించి ఏ పంటలను సాగు చేస్తున్నారో తెలుసుకున్నారు. రైతులు కార్యాలయం చుట్టూ తిరిగి సమయం వృథా కాకూడదనే ఆలోచనతో ప్రభుత్వం అధికారులనే రైతుల వద్దకు పంపింది. ఇంటింటికీ తిరుగుతూ రైతులను భూముల వివరాలు అడిగి తెలుసుకుని సమస్యలు ఏ రూపంలో ఉన్నాయి. వాటిని ఏ విధంగా పరిష్కరించుకో వాలో రైతులకు వివరించారు. ఇందులో రైతులు అధికారుల దృష్టికి వారి సమస్యలను దరఖాస్తులతో లిఖిత పూర్వకంగా పెట్టుకున్నారు. ఇందులో పేర్లు తప్పులు సరిదిద్దుటకు 5910, పట్టా మార్పునకు పోతీలు, డాక్యుమెంట్లు 841 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం మండలంలో 15,753 మంది రైతులకు 1- బీ ఫారాలు రెవెన్యూ అధికారులు ఇచ్చారు. దాదాపు రైతులు తెలిపిన వివరాల ప్రకారం సమస్యలన్ని పూర్తి చేసినట్లేనని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నో ఏండ్ల తరబడి ఉన్న భూ సమస్యలు గ్రామాల్లోనే అక్కడికక్కడే పరిష్కారం కావడంతో రైతు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందులో కొన్ని పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములు అసైన్డ్‌మెంటు వంటివి పీవోటీ కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

హద్దులతో సమస్య పరిష్కారం...

భూములు సరైనా హద్దులు లేక ఒకరి భూముల్లోకి ఒకరు జరిగి గుంటలు తక్కువ వచ్చిన వారికి సరైనా కొలతలు కొలిచి హద్దులు చూపడం జరిగింది. ప్రతి సంవత్సరం రైతులు తమ భూములు దుక్కులకు చదును చేసినప్పుడల్లా హద్దుల విషయంలో గొడవలు పడేవారు. ఈ భూ ప్రక్షాళనలో ఎవరి భూములు వారికి హద్దులు చూపడం వల్ల సమస్య పరిష్కారం అయ్యింది. ఎలాంటి పంచాయితీలు లేకుండా రైతులు తమ భూములను సాగు చేసుకునేందుకు ప్రభుత్వం పరిష్కారమార్గం చూపింది.

పీవోటీ కేసులో ప్రభుత్వ భూములు...

ప్రభుత్వం భూమిలేని పేదలకు ఉపాధి కోసం గతంలో పంపిణీ చేసిన అసైన్డ్‌మెంటు, లేనివి పట్టాభూములు కొందరు విక్రయించినట్లు సర్వేలో తెలినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇట్టి భూములు పీవోటీ కేసుల్లో పెట్టినట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. ఈ భూములు ఎవరు అమ్మకూడదు కొనకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ పలు గ్రామాల్లో అమ్మకాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. భూముల విలువ పెరుగడంతో కొందరు అమ్మిన వారు కొన్న వారికి ఎదురు తిరుగడంతో వారి విషయం బయటపడినట్లు తెలిసింది. మండలంలో పెద్దాపూర్, నందికంది, నిజాంపూర్, పొట్టిపల్లి, మద్దికుంట, రేజింతల్, వెంకటాపూర్, సిద్దాపూర్, ఎన్కెపల్లి, ఏటిగడ్డసంగం, మాచిరెడ్డిపల్లి, వెల్టూర్, ముబారక్‌పూర్ గ్రామాల్లో 76ఎకరాల 05 గుంటల భూమిని విక్రయించినట్లు తెలిసింది. ఇలాంటి భూములు విక్రయించినవి అధికారులు సరిగ్గా దృష్టి పెడితే వందల ఎకరాలు బయటపడుతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ భూములను రైతులను కొందరు దళారులు బుజ్జగించి తక్కువ ధరకు అమ్మించి 99 సంవత్సరాల కౌలు నామపత్రాలు రాసుకున్నారని సమాచారం.

అన్ని పూర్తి చేశాం...



ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం సదాశివపేట మండలంలో పూర్తయ్యింది. ఈ భూ రికార్డుల ప్రక్షాళనలో రైతులు వివిధ రకాల సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారు. రైతుల ఇంటి వద్దకు వెళ్లి 1-బీ ఫారాలను పంపిణీ చేయడం జరిగింది. ఏండ్ల తరబడి ఉన్న సమస్యలను వారం పది రోజుల్లోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నాం. పేర్లు, తప్పులు సరిదిద్దుట, హద్దులు సరి చేయుట, పౌతీ మార్పులు చేసి రైతులకు ఊరట కలిగించడం జరిగింది.

– అనిల్‌కుమార్, తహసీల్దార్

ఎస్పీని కలిసిన పోతిరెడ్డిపల్లి సర్పంచ్



ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న సర్పంచ్ సుమంగళి

సంగారెడ్డి రూరల్ : జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డిని పోతిరెడ్డిపల్లి సర్పంచ్ సుమంగళి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంతో పాటు పోతిరెడ్డిపల్లిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఎస్పీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె వెంట నాయకుడు చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు ఉన్నారు.

10,11 తేదీలల్లో సంక్రాంతి పండుగ పోటీలు

సంగారెడ్డి మున్సిపాలిటీ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 10,11 తేదీలలో సంగారెడ్డి డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పోటీలను నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీధర్‌మహేంద్ర, బంగారు కృష్ణలు తెలిపారు. గురువారం పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో భాగంగా 10 తేదీన ఉదయం 11 గంటలకు విద్యార్థులు, యువకులకు పతంగుల పోటీలు, 11న ఉదయం 11 గంటలకు విద్యార్థినీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ.2వేలు, తృతీయ బహుమతి రూ.1000 అందజేయబడుతుందన్నారు. పోటీలు స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. 6వతేదీ నుంచి పోటీల్లో పాల్గొనే వారి పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 9866793455, 9502151996 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

సంగారెడ్డి రూరల్ : అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా జరిగింది. గురువారం స్థానిక సాయిబాబా మందిరంలో గురుస్వాములు ప్రకాశ్, శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప మాలాధారణ చేసిన స్వాములు చేసిన అయ్యప్ప భక్తి గీతాలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అనంతరం స్వాములకు, పూజలో పాల్గొన్న ఇతర భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాపడిపూజలో ప్రభాకర్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్ఎస్ఎస్' ఆధ్వర్యంలో శ్రమదానం

సదాశివపేట టౌన్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛ తెలంగాణలో భాగంగా మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. పాఠశాల పరిసర ప్రాంతంలోని పిచ్చి మొక్కలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అంజన్‌గౌడ్ మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలలో మురికినీరు నిల్వకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 'స్వచ్ఛభారత్-స్వచ్ఛ తెలంగాణ'లో భాగంగా 15రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏటా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో శీతాకాల శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు శ్రమదానంలో ఉత్సాహంగా చేపడుతున్నారన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు విష్ణువర్ధన్‌రెడ్డి, దస్తయ్య, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

టీ పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



టీ పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట : తెలంగాణ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో 2018 సంవత్సరం క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీ పీఆర్‌టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2018 నుంచి మళ్లీ వచ్చే కొత్త సంవత్సరం వరకు నియోజక వర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీపీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు సంజీవయ్య, నాయకులు చంద్రారెడ్డి, నాగిరెడ్డి, అంజిరెడ్డి, నరసింహారెడ్డి, కనకరాజు, లక్ష్మీనర్సమ్మ, డబోరా, టీఆర్ఎస్ నాయకులు అన్నిశెట్టి మల్లేశం, ఎర్రోళ్ల చిన్న, మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట : సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంకటాపూర్‌కు చెందిన ఆరుట్ల కృష్ణకు రూ.36వేలు, ఆత్మకూర్ గ్రామానికి చెందిన తుల్జన్నకు రూ.8వేలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యసేవలు పొందడానికి సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. ఎవరైనా వైద్యం చేసుకుంటూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు ఈ సీఎంఆర్ఎఫ్ పథకానికి దరఖాస్తులు చేసుకుని మెరుగైన వైద్యసేవలు పొంది ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చిన్న, మండల యువత అధ్యక్షుడు నరేశ్, వెంకటాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజు, నాయకులు బాల్‌రాజు, లక్ష్మణ్, బాబూజీ, రాజశేఖర్‌రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'వృత్తి' కోర్సులపై అవగాహన

సంగారెడ్డి చౌరస్తా : విద్యతో పాటు ఆయా వృత్తి కోర్సులపై అవగాహనక కలిగి ఉండాలని సెయింట్ ఆంథోనీస్ పాఠశాల అకాడెమిక్ డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు గురువారం స్థానిక శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన వృత్తిలో రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ జయబాలరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృక్షాలతోనే పర్యావరణ పరిరక్షణ

సంగారెడ్డి చౌరస్తా : వృక్షాలతోనే మానవ మనుగడ సాధ్యమని తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక తారా కళాశాల పీజీ వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.
ముఖ్యంగా యువత వృక్షశాస్త్ర అభివృద్ధి కోసం పరిశోధనలు చేయాలని సూచించారు. కళాశాల న్యాక్‌కు వెళ్తున్నందున ఈ సారి కళాశాల ఆవరణలో వివిధ మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రత్నప్రభ, పరీక్షల విభాగం పర్యవేక్షకుడు డాక్టర్ కరుణాకర్, గ్రంథపాలకుడు విద్యాసాగర్, అధ్యాపకులు డాక్టర్ రమేశ్‌బాబు, హెచ్ఆర్ అనిత, జ్ఞానేశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు ధ్యానంపై శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రేఖ

కొండాపూర్ : మండల కేంద్రమైన కొండాపూర్‌లోని పంచాయతీ కార్యాలయంలో కహన శాంతి వనం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రేఖ అంగన్‌వాడీ టీచర్లకు గురువారం ధ్యానంపై శిక్షణ ఇచ్చారు.
మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు ధ్యానంపై రంగారెడ్డి జిల్లా చేగూర్ గ్రామానికి చెందిన స్వచ్ఛంద సంస్థ వారు ధ్యానంతో కలిగే లాభాలను వారికి వివరించారు. మూడు రోజులుగా మండలంలో శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. నిత్యం వివిధ సమస్యలతో సతమతమవుతున్న యువతీ యువకులు, వృద్ధులు మనశాంతి లేక ఆనందాన్ని కోల్పోతున్నారన్నారు. వారికి ప్రతి రోజు మధ్యాహ్న సమయంలో కొద్దిపాటి సమయంలో ధ్యానం చేస్తే ఆరోగ్యం ఆనందంగా ఉంటుందన్నారు.
ధ్యానంతో ఆరోగ్యం, ఆనందం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మీరాబాయి, జ్యోతి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నారాయణఖేడ్

ntnews.com ntsangareddy.com

రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ: నారాయణఖేడ్‌రెడ్డి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. సంఘం అభ్యున్నతి, రెడ్డిల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉండి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సంగారెడ్డి, ఇతర బాధ్యులు మాణిక్‌రెడ్డి, సంగారెడ్డి, పండరిరెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బసిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, జైపాల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నర్సింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ సమావేశం

కంగ్టి: మండల వనరుల కార్యాలయంలో గురువారం అన్ని పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మల్లేశం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిపై ఎస్ఎంసీ చైర్మన్లు తోడ్పడాలని కోరారు. ప్రతియేటా పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరవుతున్నాయని, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్‌లు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి



రక్త పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కంగ్టి: స్క్రీనింగ్ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంగ్టి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ అన్నారు. గురువారం కంగ్టి పీహెచ్‌సీలో రక్త పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల పైబడిన వారికి ఉచితంగా రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల వారిగా స్క్రీనింగ్ పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 15 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. రక్త పరీక్షల్లో పాజిటివ్ కేసులు నమోదైతే వారికి వేరే దవాఖానలకు తరలిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో...

సిర్గాపూర్: జాతీయ క్యాన్సర్, మధుమేహం గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి రోగులకు స్క్రీనింగ్ వైద్యపరీక్షలు నిర్వహించామని సిర్గాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి అనీల్‌రెడ్డి గురువారం తెలిపారు. స్థానిక దవాఖానలో ఏర్పాటు చేసిన శిబిరంలో 100 మందికి బీపీ, డయాబెటిస్, క్యాన్సర్, బ్రీత్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ తదితర వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు చేపట్టినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు వ్యాధుల నివారణ మరియు నియంత్రణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో శాహేద్, పీహెచ్‌ఎన్ నిర్మలమ్మ, ఎంపీహెచ్‌ఏ రాంచెందర్ ఏఎన్‌ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూలు చేస్తున్న ఎంపీడీవో, ఫీల్డ్ ఆఫీసర్

కల్హేర్: ఎస్టీ కార్పొరేషన్ కింద స్వయంఉపాధి కోసం ఎస్‌బీఐ కల్హేర్ శాఖ కింద మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 82 మందికి ఇంటర్వ్యూను నిర్వహించినట్లు ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. ఎస్‌బీఐ కింద ఉన్న కల్హేర్, మార్డి, రాపర్తి, మాసాన్‌పల్లి గ్రామాలకు చెందిన 82 మంది ఎస్టీ కార్పొరేషన్ కింద స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణం పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ మేరకు బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ విజయ్‌కుమార్ సమక్షంలో ఇంటర్వ్యూను చేపట్టగా. 90 శాతం మహిళలు బర్రెల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు.

నాగదర్‌లో 200మందికి వైద్య పరీక్షలు



రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కల్హేర్: అసంక్రమిత వ్యాధుల నిర్ధారణలో వైద్యశిబిరంలో 200 మందికి వైద్యపరీక్షలు చేపట్టినట్లు కల్హేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌వో నారాయణ తెలిపారు. గురువారం కల్హేర్ మండలంలోని నాగ్‌దర్‌లో అసంక్రమిత వ్యాధులను నిర్ధారించేందుకు కల్హేర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి గ్రామసర్పంచ్ సరస్వతి వసతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరంలో వ్యక్తి ఎత్తు, బరువు, బీపీ, మధుమేహం, నడుము కొలత, బీపీ, మధుమేహం, అస్తమా, తదితర వ్యాధులను గుర్తించేందుకు 200 మందికి వైద్యపరీక్షలు చేపట్టామన్నారు. అందులో 38 మందికి పలు రకాల జబ్బులు ఉన్నట్లు నిర్ధారించామన్నారు. నలుగురికి అస్తమా, నలుగురికి క్షయ, 12 మందికి బీపీ, 8మందికి మధుమేహం, 10 మందికి మధుమేహం, బీపీ ఉన్నట్లు నిర్ధారించామన్నారు. వీరందరికీ 104 వాహనం ద్వారా ప్రభుత్వం ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు. తక్కువ మంది శిబిరానికి రావడంతో మరోరోజు శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం గుప్త, హెల్త్ సూపర్‌వైజర్ మేరీ, ఏఎన్‌ఎంలు కే.బాలమణి, బీ.శాంతాబాయి, వై.లలిత, ఎన్.హిందు బాయి, ఎం.రేణుక, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రత్నయ్యలు పాల్గొన్నారు.

బాలికలకు కంటి అద్దాల పంపిణీ



కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

సిర్గాపూర్: కంటిచూపు లోపం ఉన్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశామని కంటి వైద్య నిపుణులు శ్యాంరావు గురువారం తెలిపారు. సిర్గాపూర్‌లోని కసూర్బా విద్యాలయంలో చదువుతున్న 12 మంది బాలికలకు గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించామని నేత్ర లోపంతో చదువడానికి ఇబ్బంది పడుతున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి అనీల్‌రెడ్డి, విద్యాలయం టీచర్లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనను విజయవంతం చేయాలి



ప్రత్యేక ప్రార్థన సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

నారాయణఖేడ్ టౌన్: సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 5వ తేదీన సాయంత్రం 2.30 గంటలకు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనకు తరలిరావాలని మాసాన్‌పల్లి ఫాస్టర్ విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతులమీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, భారతదేశం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు విదేశీయులు గ్రహమ్ లట్జ్ ముఖ్యఅతిథిగా వస్తున్నారని తెలిపారు. అందుకుగాను నారాయణఖేడ్ ప్రాంత పరిధిలోని పాస్టర్లు, క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనను విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి



ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న ఎంఈవో

మనూరు: పాఠశాలల విద్యాభివృద్ధికి ఎస్ఎంసీ చైర్మన్‌లు సహకరించాలని ఎంఈవో నాగారం శ్రీనివాస్ అన్నారు. గురువారం మనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని బడిమానేసిన పిల్లలు బడిలో చేర్పించేలా చూడాలన్నారు. విద్యార్థుల తల్లీతండ్రుల సహకారం ఉంటేనే వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందన్నారు. దీంతో పాటు పాఠశాలకు వచ్చే నిధులతో పాఠశాల అభివృద్ధిపై చర్చించుకోవడం ఎంతైనా అవసరమన్నారు. అనంతరం మనూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ సంతోశ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపల్లిలో శివ దీక్షాధారణ



పూజలు చేస్తున్న శివస్వాములు

కంగ్టి: మండలపరిధిలోని ఎంపల్లి హనుమాన్ ఆలయంలో గురువారం ఆయా గ్రామాలకు చెందిన భక్తులు శివ దీక్షాధారణ గావించారు. ఇందులో భాగంగా కంబాపూర్‌కు చెందిన గురునాథ్‌స్వామి మాలాధారణ గావించారు. కామారెడ్డి జిల్లా గోందేగావ్, కారేగావ్, ఖష్ణాపూర్, కంబాపూర్ అదేవిధంగా మండలపరిధిలోని తడ్కల్, జమ్గీ(కె), జమ్గీ(బీ), దామర్‌గిద్ద, బాన్సువాడ, ముర్కుంజల్, తదితర గ్రామాల భక్తులు శివదీక్ష స్వీకరించారు. అన్నదానం నిర్వహించారు.

ఎస్సీ హాస్టల్ రికార్డులు సీజ్



రికార్డులు తనిఖీ చేసి సీజ్ చేస్తున్న డీటీ సీఎస్

సిర్గాపూర్: హాస్టల్‌కు సంబంధించిన సన్నబియ్యం పక్కదారి పట్టిన వైనాన్ని గురువారం అధికారులు బహిర్గతం చేశారు. వివరాలీవిధంగా ఉన్నాయి. మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎస్సీ హాస్టల్‌కు చెందిన 4క్వింటాళ్ల సన్నబియ్యం, 1.14క్వింటాలు దొడ్డు బియ్యంను అక్రమంగా ఆటోలో తరలిస్తుండగా డిసెంబర్ 22న పోలీసులు, ఉప తహసీల్దార్ పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు గురువారం నారాయణఖేడ్ సివిల్ సప్లయి డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్‌రావు స్థానిక హాస్టల్‌ను సందర్శించి తనిఖీ చేశారు. అయితే 2015,16,17-18 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల హాజరు రిజిష్టరు, స్టాక్ రిజిష్టరు, జారీ చేయు రికార్డులను సీజ్ చేసినట్లు డీటీ సీఎస్ లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ విషయంలో ఉన్నతాధికారులకు నివేదికలను అందజేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వీఆర్‌వోలు ఆగమయ్య, విఠల్, రాములు ఉన్నారు.

జాతీయ పక్షిని అధికారులకు అప్పగింత



నెమలిని పోలీసులకు అప్పగిస్తున్న ఎండీ. జబ్బర్

కల్హేర్: గాయాలతో రోడ్డుపై ఉన్న నెమలిని రక్షించి పోలీసులకు అప్పగించిన సంఘటన బుధవారం రాత్రి కల్హేర్ మండలం మాసాన్‌పల్లి చౌరస్తాలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ ఏడుకొండలు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మాసాన్‌పల్లి చౌరస్తాలో ఒక కన్ను లేక రోడ్డుపై ఉన్న నెమలిని కుక్క లు వెంబడించి గాయాలు చేస్తుండగా నిమ్రా మొబైల్ సర్వీస్ సెంటర్‌ను నడుపుతున్న ఎండీ.జబ్బర్ నెమలిని కాపాడాడు. వెంటనే కల్హేర్ ఎస్‌ఐ ఏడుకొండలుకు సమాచారం ఇచ్చి నెమలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. ఎస్‌ఐ నెమలికి ప్రథమ చికిత్సలు చేయించి నారాయణఖేడ్‌లోని అటవీశాఖ అధికారి సెక్షన్ ఆఫీసర్ రామాంజనేయులుకు సమాచారం అందించి నెమలిని అప్పగించామన్నారు. కాగా, నెమలిని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు ఆయన తెలిపారు.

గీతారెడ్డికి సావిత్రిబాయి పూలే అవార్డు



గీతారెడ్డికి అవార్డు అందజేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్ టౌన్: సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా భాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య కళా విజ్ఞాన కేంద్రంలో టీఆర్‌ఎస్ జిల్లా మహిళా విభాగం బాధ్యులు, జాగృతి నారాయణఖేడ్ కో-కన్వీనర్ చింతల గీతారెడ్డికి సావిత్రిబాయి పూలే రాష్ట్ర ఉమెన్ సోషల్ అసోసియేషన్ సంస్థ వారు జిల్లా స్థాయి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు. తనకు అవార్డును అందజేసిన సావిత్రిబాయి పూలే సంస్థ అధ్యక్షురాలు బెల్లం మాధవి, కరీంనగర్ జడ్పీ ఛైర్మన్, టీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తూల ఉమ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు గుండు సుధారాణి, బీసీ కమిషనర్ ఛైర్మన్ రాములు, ఎంబీసీ ఛైర్మన్ తాడురి శ్రీనివాస్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

చలి పంజా

- పెరిగిన చలి తీవ్రత
- ఉదయాన్నే వీస్తున్న శీతలగాలులు
- వారం రోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- బిక్కుబిక్కుమంటున్న కూలీలు, కార్మికులు
- చలి నుంచి కాపాడుకో వాలంటున్న నిపుణులు

ఎముకలు కొరుకుతున్న చలి.. ప్రజలు గజగజ వణుకుతున్నారు. ఉదయం 10 గంటలు దాటినా తగ్గని చలిగాలులు.. సాయంత్రం 5 దాటితే చాలు మళ్లీ వణుకు షురూ.. ఇలా వారంరోజులుగా ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. చలి నుంచి రక్షణ పొందేందుకు తగు చర్యలు తీసుకోవాలి. శరీరాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి. చలి.. దాని తీవ్రత..రక్షణ చర్యలు తదితరాలపై ప్రత్యేక కథనాలు..



మరుపురాని కాలం

సంగారెడ్డి కల్చరల్, నమస్తే తెలంగాణ : చలిపంజాకు ఎవరూ మినహాయింపు కాదు. అందరికీ దాని ప్రభావం తప్పదు. కానీ దాన్ని ఎదుర్కొనే విధానంలోనే తేడాలుంటాయి. చలి ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో జనజీవనమే స్తంభించిపోతుంది. ఈ కాలం మరపురానిది. ఈ కాలంలో ఉదయాన్నే బయటికి వెళ్లాలంటే కండరాలు, చర్మం బిగుసుకపోతాయి. ఏ కాలంలో చేసిన పనులు మరచి పోవచ్చేమో కానీ శీతాకాలంలో చేసిన పనులు అస్సలే మరచిపోలేము. చలి ముదరుతున్నా కొద్ది గ్రామీణ తెలుగు లోగిలి ఎంతో ఆకర్షణీయంగా తయారవుతుంది. మకర సంక్రాంతి ఆగమనమే అని చెప్పక తప్పదు. కొత్త పంట బండ్ల మీద ఇంట్లోని గాదెల వైపు పరుగులు తీస్తుంది. మంచు బిందువుల్లో తడిసిన ముద్ద బంతులు.. గుమ్మంలో ముత్యాల ముగ్గులు.. సూర్యుడిని, గ్రామీణుల్ని మేలుకొలిపే హరిదాసు పాటలు.. గంగిరెద్దుల ఆటలు.. బోగి మంటలు.. ఆనందపరిచే ఆటల పోటీలు.. కొన్నిచోట్ల కోడి పందేలు.. ఇలా ఎన్నింటినో మొదలైనవన్నీ శీతాకాలంలో తీసుకొచ్చే కొత్త అందాలు. గుండెలను, తనువును ఉదయం, సాయంత్రం వేళల్లో వణికించనా మన సంప్రదాయ బావుకతను ఇనుమడండింపజేసిదీ ఈ హేమంత రుతువులో వచ్చే చలికాలమే.

కోటులోనే కుంపటి..

మన దేశంలో శీతాకాలం గమ్మత్తుగా ఒక్కో ప్రాంతంతలో ఒక్కో రకంగా ఉంటుంది. చాలా ప్రాంతాల్లో మరీ ఎక్కువ కాలం ఉండదు. కాబట్టి చాలామంది ఈ కాలాన్ని ఆనందంగా గడపాలనుకుంటారు. రూమ్ హీటర్లు, ఎయిర్ కండీషన్డ్ గదుల్లో నులి వెచ్చదనాన్ని కొనుక్కునే భాగ్యవంతులు కొందరైతే, మంచాల కింద కుంపటి వెలిగించుకొని, శాలువాలనూ, రగ్గుల్లోనూ వెచ్చదనాన్ని వెతుక్కునేవాళ్లు మరికొందరు.. అయితే చలి ఎక్కువగా ఉన్న కాశ్మీరీలు మాత్రం కాంగ్డీలను అక్కున చేర్చుకుంటారు. కాంగ్డీ లేందే ఇల్లు కదలరు. సరికాదా, దీన్ని తమ పక్కన పెట్టుకునే నిద్రపోతారట. సిల్కు టోపీ పెట్టుకొని, ఎంబ్రాయిడరీ కోటు వేసుకొని పెళ్లికి వెళ్లాలన్న కోటులోపల వెచ్చదనాన్ని అందించే కాంగ్డీ తోడుండాల్సిందే. మహిళలు అయితే షాల్ కప్పుకొని లోపల దీన్ని పట్టుకుంటారట. ఇంతకీ ఈ కాంగ్డీ ఎమిటంటే వీలుగా ఉండే ఓ చిన్న ఎదురు బుట్టలో మట్టి కుండను ఉంచి అందులో బొగ్గు, బూడిద వేసి వెలిగిస్తారు. ఇది చాలా సేపు రగులుతూ వెచ్చదనాన్ని ఇస్తుంది. వంకర్లు పోతున్న వేళ్లను కాంగ్డీ మీద పెట్టి సరిచేసుకుంటారట! చలి బాధితులు.

చలి.. విశేషాలు..

- అంతరిక్షంలో మృత నక్షత్రం నుంచి వెలువడిన వాయువుల నుంచి, ధూళి నుంచి ఏర్పడిన నెబ్యులాను విశ్వంలోకెల్లా అతి చల్లని ప్రాంతంగా గుర్తించారు. అక్కడ ఎప్పుడూ మైనస్ 272 సెంటీగ్రేడు డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది.
- అంటార్కిటికాలోని ఓస్లోక్‌లో చరిత్రలోనే అతి తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. ఇక్కడ 1983 జులై 21న మైనస్ 89.4 డిగ్రీల సెంటీగ్రేడ్ రికార్డయింది. అంటే సాధారణ ఉష్ణోగ్రత కన్నా సుమారు 100 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువన్నమాట.
- ప్రపంచంలోకెల్ల నివాసిత శీతల ప్రాంతాల్లో రెండోది మన మంచుకొండల్లోనే ఉంది. అదే కాశ్మీర్‌లోని ద్రాస్. సుమారు 16 వేల మంది ముస్లింలు అక్కడ నివసిస్తున్నారు. మనదేశమంతటా వరుణిడి కటాక్షం కోసం పూజలు చేస్తే ద్రాస్ ప్రజలు మాత్రం సూర్యుడి కరుణాల కిరణాల కోసం ప్రార్థనలు చేస్తుంటారు. చలికాలంలో వీళ్లు మంచును కరిగించుకొని నీటిని తాగాల్సిందే. 1995లో మైనస్ 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు చేసుకొని సైబీరియాతో సై అంది.
- 1946 జనవరి 8న రాత్రి భాగ్యనగర వాసుల్ని చలి గజగజ వణికించింది. 400 సంవత్సరాల పైబడిన నగర చరిత్రలో బహుశా అదే అత్యంత శీతల రాత్రి కావచ్చు. ఆ రోజు 61 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.
- బ్రిటన్‌లో ఒక్కో కుటుంబం చలికాలంలో వెచ్చని గూటి కోసం తమ ఆదాయంలో 10 శాతం ఖర్చు పెడుతారట. అన్నింటా ముందున్న ఆ దేశంలో చలి కాలంలో వచ్చే వ్యాధుల వల్లే ఏటా వేల మంది చనిపోతుంటారని అంచనా.
- అల్లం, వెల్లుల్లి, మిరియాలు, దాల్చిన చెక్క, యాలకుల్లాంటివి రక్త ప్రసారాన్ని మెరుగుపరుస్తాయి. శరీరానికి కావాల్సిన వేడిని అందిసాయి.
- చలికాలంలో వచ్చే పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే వీటిని చల్లటి పానీయాల రూపంలో కన్నా వేడి సూపుల ద్వారా తీసుకోవడం మంచిది.
- స్టీలు కన్నా కూడా ఉన్ని ధ్రుడమైనదన్న విషయం మీకు తెలుసా అంటున్నారు వస్త్ర పరిశోధకులు. ఊలు అగ్ని నిరోధకంగా కూడా పనిచేస్తుంది.
- సముద్రం మధ్యలో ఉన్న ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో చలి చాలా ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఉన్నిలో 80 శాతం ఉన్ని ఆస్ట్రేలియా దేశమే ఉత్పత్తి చేస్తుంది. ఆ దేశంలో కేవలం ఉన్ని కోసమే 12 కోట్ల గొర్రెల్ని పెంచుతున్నారు. ఏటా ఈ దేశం మూడు లక్షల బేళ్ల ఊలును విక్రయిస్తుంది. ఏటా 78 కోట్ల 60 లక్షల కిలోల ఉన్నిని ఎగుమతి చేస్తోంది.



బహుపరాక్..!

- **చలి నుంచి రక్షణ పొందండి..**
- చలికి చర్మం పొడిబారుతుంది. దీంతో శరీరం బాగా బిగుతుగా ఉంటుంది. చలికి బాగా వణికిపోతాం. ద్విచక్రవాహనంపై వెళ్లే సమయంలో బాగా చలేస్తుంది. ఇలాంటప్పుడు స్కార్ఫ్, జర్కిన్, తలకు హెల్మెంట్, కాళ్లకు షూ, చేతులకు గ్లౌజులు వేసుకోవాలి.
- శరీరానికి లోషన్, మాయిశ్చరైజర్లు రాసుకోవడం వల్ల కోమలంగా మారుతుంది. గ్లిజరిన్, కొబ్బరి నూనె లాంటివి స్నానం చేసిన వెంటనే శరీరానికి రాసుకోవాలి.
- ఒంటికి గ్లిజరిన్ లాంటి సబ్బులు వాడాలి. సబ్బుతో శరీరాన్ని మొత్తం రుద్దకూడదు. పీహెచ్ 7కు తక్కువ ఉన్న సబ్బులు చర్మాన్ని రక్షిస్తాయి.
- వారానికోసారి, ఆలివ్ ఆయిల్, కొబ్బరి నూనెతో మసాజ్ చేసుకోవాలి. తరువాత తలస్నానం మేలు.
- గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. ముందుగా వైట్ ప్యారాఫిన్, పెట్రోలియం జెల్లీ, లిక్విడ్ ప్యారాఫిన్ లాంటి మాయిశ్చరైజర్లు రాసుకుని స్నానం చేయడం మేలు.
- చలికి కళ్ల చుట్టూ దురద వచ్చే ప్రమాదం ఉంది. దీన్నుంచి రక్షించుకోవడానికి విటమిన్-ఇ క్రీమ్ రాయాలి.
- చలికి పెదాలు పగిలి రక్తాలు కారే ప్రమాదముంది. వ్యాజిలిన్, లిప్‌బామ్ లాంటివి రాయాలి.
- చలికాలంలో ఎగ్జిమా లాంటి చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదముంది. నీరు కారి పొక్కులు వస్తాయి. ఇలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.
- రాత్రివేళల్లో విధులు ముగించుకుని వెళ్లేవారు సింథటిక్, స్కిన్ ప్రొటెక్షన్ కోట్లను ధరించాలి. తలకు హెల్మెంట్, జర్కిన్లు, కాళ్లకు షూ ధరించాలి.
- చలిలో చిన్నపిల్లలను, వృద్ధులను తిప్పడం మంచిది కాదు. వీరు వెచ్చని దుస్తులు ధరించాలి.
- కొందరు చలికాలం కదా అని బకెట్ల కొద్దీ వేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. దీనివల్ల శరీరంపై ఉండే కణాలు చనిపోతాయి. చర్మం ముడుతలు బారుతుంది. ఫలితంగా వయసు మీద పడినట్లు కనిపిస్తుంది. అందుకే పది నిముషాలకంటే ఎక్కువ సేపు స్నానం చేయొద్దు. రోజూ పడుకునేటప్పుడు, నిద్ర లేవగానే మాయిశ్చరైజర్లు రాసుకోవడం మరువొద్దు.



గుండె సంబంధ బాధితులు.. జాగ్రత్తలు

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు చలికాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు చలిలో తిరగకుండా ఉండటం మంచిది. చలిలో గుండెపోటు, ఛాతీ నొప్పులు వచ్చే సూచనలు ఉన్నాయంటున్నారు ఫిజీషీయన్లు. హృద్రోగంతో బాధపడేవారు సమయానికి మందులు వేసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. చలికి సైనస్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీలైనంత వరకు సూర్యుడు కాస్త వెలుగులోకి వచ్చిన తరువాతే జాగింగ్, వ్యాయామం చేయడం మంచిది. సాయంత్రం వేళల్లో మరీ మంచిది. ఉదయాన ఇంట్లోనే యోగా చేయడం మేలు. రాత్రిపూట ప్రయాణించాల్సి వస్తే స్వెట్టర్, జర్కిన్, మంకీ క్యాప్ తప్పనిసరిగా ధరించాలి.



వృద్ధులు.. మీ ఆరోగ్యం కాపాడుకోండి..

- పెద్ద వయస్సు వారికి వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. దాంతో శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు అధికంగా వచ్చే అవకాశముంది. పొగతాగడం, మత్తు పానీయాలు తీసుకోకూడదు.
- శరీర ఆరోగ్యాన్ని బట్టి వారు సూర్యుడు వెలుగులోకి వచ్చాకే వ్యాయామం చేయాలి.
- చర్మానికి లోషన్స్ రాసుకోవాలి. లేదంటే చర్మం పూర్తిగా బిగుసుకుపోతుంది.
- వ్యాయామానికి ఒక్కరే వెళ్లకుండ ఒక్కరిని వెంట తీసుకెళ్లాలి.



ఆస్తమా రోగులు అప్రమత్తంగా ఉండాలి

- ఆస్తమా ఇబ్బంది ఉన్న వారు చలిగాలి వీచే సమయంలో ఆరుబయట తిరగరాదు. వ్యాధిని అదుపులో ఉంచే ఔషధాలను క్రమం తప్పకుండా వాడాలి.
- చల్లని పానీయాలు, ఐస్‌క్రీములు, చాక్లెట్లు తదితర వాటికి దూరంగా ఉండాలి.
- శరీరమంతా ఉలెన్ దుస్తులు కప్పుకోవాలి. ముఖ్యంగా మంకీ క్యాప్, స్కార్ఫ్ ధరించాలి..
- వేడి పదార్థాలే భుజించాలి.
- ఫ్యాన్ అధిక వేగంతో ఉండకూడదు.
- చలి బాగా ఉంటే రూమ్ హీటర్ వాడాలి.
- పడని ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.
- దోమల కాయిల్స్ వాడటం మానేయాలి.
- నీరు వేడి చేసి చల్లార్చి తాగాలి.
- గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది.



చక్కటి ఆహారంతో చలి దూరం

సంగారెడ్డి మున్సిపాలిటీ : ఉష్ణోగ్రతలు తగ్గడంతో రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలతో ఈ సమస్యలను అధిగమించివచ్చునని నిపుణులు చెబుతున్నారు. చలిని తట్టుకోవాలంటే మనం ఎలాంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం.



పాలకూర : ఆకుకూరలు చలికాలంలో ఎంతో మేలు చేస్తాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పాలకూర ఇనుము, కాల్షియం, సమృద్ధిగా లభిస్తాయి. ప్రతిరోజూ పాలకూరను ఉడికించి లేదా సూపు, రసం రూపంలో తీసుకుంటే ఎంతో మంచిది. ఎముకల పటిష్టానికి దోహదం చేస్తుంది. చలి నుంచి కొంత ఉపశమనం పొందవచ్చు.



దానిమ్మ : సకల పోషకాల నిధి దానిమ్మ. రక్తకణాల వృద్ధికి దోహదం చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజ లవణాలు, పాస్పరస్ లభిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తి పెంచి శరీరం అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది.



డ్రైఫ్రూట్స్ : చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాలి. అన్నిరకాల డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు మెండుగా ఉంటాయి. చలికాలంలో కావాల్సిన శక్తి వీటితో లభిస్తుంది. జీర్ణ శక్తిని అధికం చేస్తాయి. రక్తాన్ని బాగా శుద్ధి చేస్తాయి. డ్రైఫ్రూట్స్ సహజంగానైనా, ఆహారంలో భాగంగానైనా తీసుకోవచ్చు. ఇలా రోజువారీ ఆహారంలో పైన పేర్కొన్న ఆహార పదార్థాలను తీసుకుంటే చలికాలంలో వచ్చే వ్యాధులతో పాటు వెచ్చదనాన్ని పొందవచ్చు.






నువ్వులు : నువ్వులను తగినంత మోతాదులో తీసుకుంటే శరీరానికి చక్కని వేడి లభిస్తుంది. నువ్వుల్లో కాల్షియం, ఖనిజ లవణాలు, మాంగనీస్, ఇనుము, మెగ్నీషియం తదితర పోషకాలు సమద్దిగా లభిస్తాయి. భోజనం తర్వాత నువ్వులతో చేసిన పదార్థాలను తీసుకోవడంతో ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. నువ్వులు చర్మం పొడిబారకుండా ఎల్లప్పుడూ తేమగా ఉంచుతాయి.



చిలగడదుంపలు (మొరంగడ్డ) : ఇవి చక్కటి పోషకాహారం.ఈ దుంపలు శరీరానికి కావాల్సిన వేడిని అందిస్తాయి. పిల్లలు, వయోజనులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ దుంపల్లో ఉండే పీచు కార్బొహైడ్రేట్స్ విటమిన్-ఎ, సీతో ఖనిజ లవణాలు శరీరానికి అందిస్తాయి. మొరంగడ్డలను ఉడికించి కొద్దిగా ఉప్పు, మిర్యాల పొడి చల్లుకుని తింటే ఆ మజాయే వేరు. దీంతో చలికాలంలో ఎదురయ్యే సమస్యలను నివారించవచ్చు.



వేరుశెనగలు : వేరుశెనగల్లో విటమిన్-ఈ, బీ3 పుష్కలంగా ఉంటాయి. మోనో శాచ్యురేటెడ్ ఫ్యాట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెకు మేలు చేస్తాయి. వేరుశెనగ గింజల్లో నూనె శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో తేమను పెంచి చర్మం పొడిబారకుండా కాపాడుతుంది.

శీతాకాలం.. జబ్బులతో ప్రమాదం



మునిపల్లి : శీతాకాలం శరీరాన్ని వణికిస్తోంది. రోజురోజుకూ చలిపంజా విసురుతోంది. ఉదయం వేళల్లో మంచుకురుస్తూ సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత చలిగాలులు వీస్తున్నాయి. ఇక రాత్రి, తెల్లారే సమయాన బయటకు రాని పరిస్థితి. వారం రోజులుగా పెరిగిన చలితో వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా ఈ కాలంలో జలుబు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధులతో ఇబ్బంది పడతారు. చర్మం పగుళ్ల (ఎగ్జిమా), డెర్మటైటీస్, చుండ్రు, పిటీరియా, సిస్ ఆల్బా, సోరియాసిస్, సిస్ ఆల్బా, సోరియాసిస్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్, చిల్‌బ్లెయిన్స్ వంటి వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంది. వృద్ధులు, చిన్నపిల్లల్లో శ్వాసకోస వ్యాధులు, న్యూమోనియా పెరుగుతోంది. ఇందుకు ప్రభుత్వ దవాఖానలకు వచ్చే బాధితుల సంఖ్యే నిదర్శనం, శీతాకాలం వ్యాధులతో చాలా మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారుల సలహాలు, సూచనలు..

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- శ్వాసకోశ వ్యాధులతో బాధపడే పిల్లలకు తక్షణమే వైద్యం అందించాలి. లేదంటే తీవ్రత పెరిగి న్యుమోనియాగా మారుతుంది. ఇది ప్రాణాంతకం.
- శర్మ పొడిబారకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలి.
- వృద్ధులు, పిల్లలు చలిలో తిరగకుండా చూసుకోవాలి.
- నీరు బాగా తాగాలి. విటమిన్ ఏ, సీ లభించే పండ్ల రసాలు తీసుకుంటే మంచిది.

జాగ్రత్త తీసుకుంటే మేలు



చలికాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబుతో పాటు వివిధ రకాల జబ్బులు సోకే ప్రమాదముంది. ఈ కాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ ఇబ్బందులు పడుతారు. అలాంటి వారు చలికి తట్టుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. తగు జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ఈ కాలంలో వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

– డాక్టర్ ఎం. గిరిధర్

అధిక మంచు.. ఆరోగ్యానికి ముప్పు

జహీరాబాద్ టౌన్ : ఇటీవలే చలి మరింత పంజా విసురుతోంది. మంచుతో పట్టణాలే తడిసి ముద్దవుతుండగా ఇంకా దట్టమైన అడవులు విస్తరించిన ఉన్న గ్రామీణ ప్రాంతాలలో చలి తీవ్రత జనాలను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. మంచే కదాని నిర్లక్ష్యం చేస్తే మన ఆరోగ్యంపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి సమయంలోనే కాస్త జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులను మాత్రం ఈ శీతాకాలంలో కంటికి రెప్పలా కాపాడుకోవడం మంచిది.

జీవక్రియల్లో మార్పు

ఇతర బుతువుల కంటే శీతాకాలం చాలా భిన్నంగా ఉంటుంది. ఉదయం 7 గంటలైనా సూర్యుడు కనిపించకపోవడం, సాయంత్రం 4 గంటలకే అస్తమిస్తాడు. ఆ తరువాత ఎముకలు కొరికే చలిగాలులతో శరీరంలోని జీవక్రియల్లో మార్పు సంతరించుకుంటుంది. తద్వారా జలుబు, జ్వరంతో పాటు ఇతర శరీర రుగ్మతలతో బాధపడాల్సి వస్తుంది.

గుండెల్లో పెట్టుకోవాలి

60 ఏండ్లు పైబడిన వృద్ధులు వేకువజామున కాలినడకను మానుకోవాలి. ఉదయం 7 గంటల తర్వాత నడక మంచిది. బయటకు వెళ్లాల్సి వస్తే శరీరానికి వెచ్చదనం ఇచ్చే దుస్తులను ఒంటినిండా కప్పుకోవాలి. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారిలో చలికి రక్తనాళాలు కుచించుకుపోయి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. న్యూమోనియా, గొంతు ఇన్ఫెక్షన్లు త్వరగా వస్తాయి. జలుబు చేస్తే నాజల్ అలర్జీ చుక్కలు వేసుకోవడం మంచిది.

చిన్నారులు, గర్భిణులు మరీ జాగ్రత్త

ఈ చలికాలంలో చిన్నారులతో పాటు గర్భిణులు దినచర్యలో మరీ జాగ్రత్తలు పాటించాలి. శీతల పానీయాల జోలికి వెళ్లకూడదు. వీలైనంత పండ్ల రసాలను తీసుకోవాలి.

- గోరువెచ్చని నీరు, తేనె, నిమ్మరసం కలుపుకుని ఉదయాన్నే తాగాలి
- గ్రీన్ టీ రోజుకు మూడుసార్లు తాగొచ్చు.
- చలికాలంలో చిన్న పిల్లలకు ఉదయం 11 గంటల తరువాత స్నానం చేయించాలి.
- చంటి బిడ్డల తలకు నూనె, కళ్లకు కాటుక, ఉగ్గుపాలు వినియోగించవద్దు.



- దోమ తెరలను తప్పనిసరిగా వినియోగించాలి.
- తల స్నానం చేయించాక సాంబ్రాణి పొగ వేయవద్దు, అలా చేస్తే శ్వాసకోస వ్యాధులు వస్తాయి.
- గర్భిణులు 2800 క్యాలరీలు, బాలింతలు 3వేల క్యాలరీల ఆహారం తీసుకోవాలి. మునుగాకు కూరలు, క్యారెట్, పాల కూర, బంగాళదుంపలో తగినంత కాల్షియం లభిస్తుంది.



- పెరిగిన చలి తీవ్రత
- ఉదయాన్నే వీస్తున్న శీతలగాలులు
- వారం రోజులుగా తగ్గిన ఉష్ణోగ్రతలు
- బిక్కుబిక్కుమంటున్న కూలీలు, కార్మికులు
- చలి నుంచి కాపాడుకో వాలంటున్న నిపుణులు

చలి పంజా

ఎముకలు కొరుకుతున్న చలి.. ప్రజలు గజగజ వణుకుతున్నారు. ఉదయం 10 గంటలు దాటినా తగ్గని చలిగాలులు.. సాయంత్రం 5 దాటితే చాలు మళ్లీ వణుకు షురూ.. ఇలా వారంరోజులుగా ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో రోజురోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. చలి నుంచి రక్షణ పొందేందుకు తగు చర్యలు తీసుకోవాలి. శరీరాన్ని కాపాడుకోవాలి. ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి. చలి.. దాని తీవ్రత..రక్షణ చర్యలు తదితరాలపై ప్రత్యేక కథనాలు..

మరుపురాని కాలం

సంగారెడ్డి కల్చరల్, నమస్తే తెలంగాణ : చలిపంజాకు ఎవరూ మినహాయింపు కాదు. అందరికీ దాని ప్రభావం తప్పదు. కానీ దాన్ని ఎదుర్కొనే విధానంలోనే తేడాలుంటాయి. చలి ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో జనజీవనమే స్తంభించిపోతుంది. ఈ కాలం మరపురానిది. ఈ కాలంలో ఉదయాన్నే బయటికి వెళ్లాలంటే కండరాలు, చర్మం బిగుసుకపోతాయి. ఏ కాలంలో చేసిన పనులు మరచి పోవచ్చేమో కానీ శీతాకాలంలో చేసిన పనులు అస్సలే మరచిపోలేము. చలి ముదరుతున్నా కొద్ది గ్రామీణ తెలుగు లోగిలి ఎంతో ఆకర్షణీయంగా తయారవుతుంది. మకర సంక్రాంతి ఆగమనమే అని చెప్పక తప్పదు. కొత్త పంట బండ్ల మీద ఇంట్లోని గాదెల వైపు పరుగులు తీస్తుంది. మంచు బిందువుల్లో తడిసిన ముద్ద బంతులు.. గుమ్మంలో ముత్యాల ముగ్గులు.. సూర్యుడిని, గ్రామీణుల్ని మేలుకొలిపే హరిదాసు పాటలు.. గంగిరెద్దుల ఆటలు.. భోగి మంటలు.. ఆనందపరిచే ఆటల పోటీలు.. కొన్నిచోట్ల కోడి పందేలు.. ఇలా ఎన్నింటినో మొదలైనవన్నీ శీతాకాలంలో తీసుకొచ్చే కొత్త అందాలు. గుండెలను, తనువును ఉదయం, సాయంత్రం వేళల్లో వణికించనా మన సంప్రదాయ బావుకతను ఇనుమడండింపజేసిదీ ఈ హేమంత రుతువులో వచ్చే చలికాలమే.

కోటులోనే కుంపటి..

మన దేశంలో శీతాకాలం గమ్మత్తుగా ఒక్కో ప్రాంతంతలో ఒక్కో రకంగా ఉంటుంది. చాలా ప్రాంతాల్లో మరీ ఎక్కువ కాలం ఉండదు. కాబట్టి చాలామంది ఈ కాలాన్ని ఆనందంగా గడపాలనుకుంటారు. రూమ్ హీటర్లు, ఎయిర్ కండీషన్డ్ గదుల్లో నులి వెచ్చదనాన్ని కొనుక్కునే భాగ్యవంతులు కొందరైతే, మంచాల కింద కుంపటి వెలిగించుకొని, శాలువాలనూ, రగ్గుల్లోనూ వెచ్చదనాన్ని వెతుక్కునేవాళ్లు మరికొందరు.. అయితే చలి ఎక్కువగా ఉన్న కాశ్మీరీలు మాత్రం కాంగ్డీలను అక్కున చేర్చుకుంటారు. కాంగ్డీ లేందే ఇల్లు కదలరు. సరికాదా, దీన్ని తమ పక్కన పెట్టుకునే నిద్రపోతారట. సిల్కు టోపీ పెట్టుకొని, ఎంబ్రాయిడరీ కోటు వేసుకొని పెళ్లికి వెళ్లాలన్న కోటులోపల వెచ్చదనాన్ని అందించే కాంగ్డీ తోడుండాల్సిందే. మహిళలు అయితే షాల్ కప్పుకొని లోపల దీన్ని పట్టుకుంటారట. ఇంతకీ ఈ కాంగ్డీ ఎమిటంటే వీలుగా ఉండే ఓ చిన్న ఎదురు బుట్టలో మట్టి కుండను ఉంచి అందులో బొగ్గు, బూడిద వేసి వెలిగిస్తారు. ఇది చాలా సేపు రగులుతూ వెచ్చదనాన్ని ఇస్తుంది. వంకర్లు పోతున్న వేళ్లను కాంగ్డీ మీద పెట్టి సరిచేసుకుంటారట! చలి బాధితులు.

చలి.. విశేషాలు..

- అంతరిక్షంలో మృత నక్షత్రం నుంచి వెలువడిన వాయువుల నుంచి, ధూళి నుంచి ఏర్పడిన నెబ్యులాను విశ్వంలో కెల్లా అతి చల్లని ప్రాంతంగా గుర్తించారు. అక్కడ ఎప్పుడూ మైనస్ 272 సెంటీగ్రేడు డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది.
- అంటార్కిటికాలోని ఓస్లోక్‌లో చరిత్రలోనే అతి తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. ఇక్కడ 1983 జులై 21న మైనస్ 89.4 డిగ్రీల సెంటీగ్రేడ్ రికార్డయింది. అంటే సాధారణ ఉష్ణోగ్రత కన్నా సుమారు 100 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువన్నమాట.
- ప్రపంచంలో కెల్ల నివాసిత శీతల ప్రాంతాల్లో రెండోది మన మంచుకొండల్లోనే ఉంది. అదే కాశ్మీర్‌లోని ద్రాస్. సుమారు 16 వేల మంది ముస్లింలు అక్కడ నివసిస్తున్నారు. మనదేశమంతటా వరుణిడి కటాక్షం కోసం పూజలు చేస్తే ద్రాస్ ప్రజలు మాత్రం సూర్యుడి కరుణాల కిరణాల కోసం ప్రార్థనలు చేస్తుంటారు. చలికాలంలో వీళ్లు మంచును కరిగించుకొని నీటిని తాగాల్సిందే. 1995లో మైనస్ 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు చేసుకొని సైబీరియాతో సై అంది.
- 1946 జనవరి 8న రాత్రి భాగ్యనగర వాసుల్ని చలి గజగజ వణికించింది. 400 సంవత్సరాల పైబడిన నగర చరిత్రలో బహుశా అదే అత్యంత శీతల రాత్రి కావచ్చు. ఆ రోజు 61 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.
- బ్రిటన్‌లో ఒక్కో కుటుంబం చలికాలంలో వెచ్చని గూటి కోసం తమ ఆదాయంలో 10 శాతం ఖర్చు పెడుతారట. అన్నింటా ముందున్న ఆ దేశంలో చలి కాలంలో వచ్చే వ్యాధుల వల్లే ఏటా వేల మంది చనిపోతుంటారని అంచనా.
- అల్లం, వెల్లుల్లి, మిరియాలు, దాల్చిన చెక్క, యాలకుల్లాంటివి రక్త ప్రసారాన్ని మెరుగుపరుస్తాయి. శరీరానికి కావాల్సిన వేడిని అందిసాయి.
- చలికాలంలో వచ్చే పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అయితే వీటిని చల్లటి పానీయాల రూపంలో కన్నా వేడి సూపుల ద్వారా తీసుకోవడం మంచిది.
- స్టీలు కన్నా కూడా ఉన్ని ధ్రుడమైనదన్న విషయం మీకు తెలుసా అంటున్నారు వస్త్ర పరిశోధకులు. ఊలు అగ్ని నిరోధకంగా కూడా పనిచేస్తుంది.
- సముద్రం మధ్యలో ఉన్న ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో చలి చాలా ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఉన్నిలో 80 శాతం ఉన్ని ఆస్ట్రేలియా దేశమే ఉత్పత్తి చేస్తుంది. ఆ దేశంలో కేవలం ఉన్ని కోసమే 12 కోట్ల గొర్రెల్ని పెంచుతున్నారు. ఏటా ఈ దేశం మూడు లక్షల బేళ్ల ఊలును విక్రయిస్తుంది. ఏటా 78 కోట్ల 60 లక్షల కిలోల ఉన్నిని ఎగుమతి చేస్తోంది.



బహుపరాక్..!

- **చలి నుంచి రక్షణ పొందండి..**
- చలికి చర్మం పొడిబారుతుంది. దీంతో శరీరం బాగా బిగుతుగా ఉంటుంది. చలికి బాగా వణికిపోతాం. ద్విచక్రవాహనంపై వెళ్లే సమయంలో బాగా చలేస్తుంది. ఇలాంటప్పుడు స్కార్ఫ్, జర్కిన్, తలకు హెల్మెంట్, కాళ్లకు షూ, చేతులకు గ్లౌజులు వేసుకోవాలి.
- శరీరానికి లోషన్, మాయిశ్చరైజర్లు రాసుకోవడం వల్ల కోమలంగా మారుతుంది. గ్లిజరిన్, కొబ్బరి నూనె లాంటివి స్నానం చేసిన వెంటనే శరీరానికి రాసుకోవాలి.
- ఒంటికి గ్లిజరిన్ లాంటి సబ్బులు వాడాలి. సబ్బుతో శరీరాన్ని మొత్తం రుద్దకూడదు. పీహెచ్ 7కు తక్కువ ఉన్న సబ్బులు చర్మాన్ని రక్షిస్తాయి.
- వారానికోసారి, ఆలివ్ ఆయిల్, కొబ్బరి నూనెతో మసాజ్ చేసుకోవాలి. తరువాత తలస్నానం మేలు.
- గోరువెచ్చటి నీటితో స్నానం చేయాలి. ముందుగా వైట్ ప్యారాఫిన్, పెట్రోలియం జెల్లీ, లిక్విడ్ ప్యారాఫిన్ లాంటి మాయిశ్చరైజర్లు రాసుకుని స్నానం చేయడం మేలు.



- చలికి కళ్ల చుట్టూ దురద వచ్చే ప్రమాదం ఉంది. దీన్నుంచి రక్షించుకోవడానికి విటమిన్-ఇ క్రీమ్ రాయాలి.
- చలికి పెదాలు పగిలి రక్తాలు కారే ప్రమాదముంది. వ్యాజిలిన్, లిప్‌బామ్ లాంటివి రాయాలి.
- చలికాలంలో ఎగ్జిమా లాంటి చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదముంది. నీరు కారి పొక్కులు వస్తాయి. ఇలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.
- రాత్రివేళల్లో విధులు ముగించుకుని వెళ్లేవారు సింథటిక్, స్కిన్ ప్రొటెక్షన్ కోట్లను ధరించాలి. తలకు హెల్మెంట్, జర్కిన్లు, కాళ్లకు షూ ధరించాలి.
- చలిలో చిన్నపిల్లలను, వృద్ధులను తిప్పడం మంచిది కాదు. వీరు వెచ్చని దుస్తులు ధరించాలి.
- కొందరు చలికాలం కదా అని బకెట్ల కొద్దీ వేడి నీళ్లతో స్నానం చేస్తుంటారు. దీనివల్ల శరీరంపై ఉండే కణాలు చనిపోతాయి. చర్మం ముడుతలు బారుతుంది. ఫలితంగా వయసు మీద పడినట్లు కనిపిస్తుంది. అందుకే పది నిముషాలకంటే ఎక్కువ సేపు స్నానం చేయొద్దు. రోజూ పడుకునేటప్పుడు, నిద్ర లేవగానే మాయిశ్చరైజర్లు రాసుకోవడం మరువొద్దు.

గుండె సంబంధ బాధితులు.. జాగ్రత్తలు

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారు చలికాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీలైనంత వరకు చలిలో తిరగకుండా ఉండటం మంచిది. చలిలో గుండెపోటు, ఛాతీ నొప్పులు వచ్చే సూచనలు ఉన్నాయంటున్నారు ఫిజీషియన్లు. హృద్రోగంతో బాధపడేవారు సమయానికి మందులు వేసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. చలికి సైనస్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వీలైనంత వరకు సూర్యుడు కాస్త వెలుగులోకి వచ్చిన తరువాతే జాగింగ్, వ్యాయామం చేయడం మంచిది. సాయంత్రం వేళల్లో మరీ మంచిది. ఉదయాన ఇంట్లోనే యోగా చేయడం మేలు. రాత్రిపూట ప్రయాణించాల్సి వస్తే స్వెట్టర్, జర్కిన్, మంకీ క్యాప్ తప్పనిసరిగా ధరించాలి.



వృద్ధులు.. మీ ఆరోగ్యం కాపాడుకోండి..

- పెద్ద వయస్సు వారికి వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉంటుంది. దాంతో శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు అధికంగా వచ్చే అవకాశముంది. పొగతాగడం, మత్తు పానీయాలు తీసుకోకూడదు.
- శరీర ఆరోగ్యాన్ని బట్టి వారు సూర్యుడు వెలుగులోకి వచ్చాకే వ్యాయామం చేయాలి.
- చర్మానికి లోషన్స్ రాసుకోవాలి. లేదంటే చర్మం పూర్తిగా బిగుసుకుపోతుంది.
- వ్యాయామానికి ఒక్కరే వెళ్లకుండ ఒక్కరిని వెంట తీసుకెళ్లాలి.



ఆస్తమా రోగులు అప్రమత్తంగా ఉండాలి

- ఆస్తమా ఇబ్బంది ఉన్న వారు చలిగాలి వీచే సమయంలో ఆరుబయట తిరగరాదు. వ్యాధిని అదుపులో ఉంచే ఔషధాలను క్రమం తప్పకుండా వాడాలి.
- చల్లని పానీయాలు, ఐస్‌క్రీములు, చాక్లెట్లు తదితర వాటికి దూరంగా ఉండాలి.
- శరీరమంతా ఉలెన్ దుస్తులు కప్పుకోవాలి. ముఖ్యంగా మంకీ క్యాప్, స్కార్ఫ్ ధరించాలి..
- వేడి పదార్థాలే భుజించాలి.
- ఫ్యాన్ అధిక వేగంతో ఉండకూడదు.
- చలి బాగా ఉంటే రూమ్ హీటర్ వాడాలి.
- పడని ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.
- దోమల కాయిల్స్ వాడటం మానేయాలి.
- నీరు వేడి చేసి చల్లార్చి తాగాలి.
- గోరువెచ్చని నీటితో స్నానం చేయడం మంచిది.

చక్కటి ఆహారంతో చలి దూరం

సంగారెడ్డి మున్సిపాలిటీ : ఉష్ణోగ్రతలు తగ్గడంతో రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. ఇలాంటి సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలతో ఈ సమస్యలను అధిగమించివచ్చునని నిపుణులు చెబుతున్నారు. చలిని తట్టుకోవాలంటే మనం ఎలాంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం.



పాలకూర : ఆకుకూరలు చలికాలంలో ఎంతో మేలు చేస్తాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పాలకూర ఇనుము, కాల్షియం, సమృద్ధిగా లభిస్తాయి. ప్రతిరోజూ పాలకూరను ఉడికించి లేదా సూపు, రసం రూపంలో తీసుకుంటే ఎంతో మంచిది. ఎముకల పటిష్టానికి దోహదం చేస్తుంది. చలి నుంచి కొంత ఉపశమనం పొందవచ్చు.



దానిమ్మ : సకల పోషకాల నిధి దానిమ్మ. రక్తకణాల వృద్ధికి దోహదం చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజ లవణాలు, పాస్ఫరస్ లభిస్తాయి. ఇవి రోగనిరోధక శక్తి పెంచి శరీరం అనారోగ్యం బారిన పడకుండా కాపాడుతుంది.



డ్రైఫ్రూట్స్ : చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాలి. అన్నిరకాల డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు మెండుగా ఉంటాయి. చలికాలంలో కావాల్సిన శక్తి వీటితో లభిస్తుంది. జీర్ణ శక్తిని అధికం చేస్తాయి. రక్తాన్ని బాగా శుద్ధి చేస్తాయి. డ్రైఫ్రూట్స్ సహజంగానైనా, ఆహారంలో భాగంగానైనా తీసుకోవచ్చు. ఇలా రోజువారీ ఆహారంలో పైన పేర్కొన్న ఆహార పదార్థాలను తీసుకుంటే చలికాలంలో వచ్చే వ్యాధులతో పాటు వెచ్చదనాన్ని పొందవచ్చు.






నువ్వులు : నువ్వులను తగినంత మోతాదులో తీసుకుంటే శరీరానికి చక్కని వేడి లభిస్తుంది. నువ్వుల్లో కాల్షియం, ఖనిజ లవణాలు, మాంగనీస్, ఇనుము, మెగ్నీషియం తదితర పోషకాలు సమద్ధిగా లభిస్తాయి. భోజనం తర్వాత నువ్వులతో చేసిన పదార్థాలను తీసుకోవడంతో ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. నువ్వులు చర్మం పొడిబారకుండా ఎల్లప్పుడూ తేమగా ఉంచుతాయి.



చిలగడదుంపలు (మొరంగడ్డ) : ఇవి చక్కటి పోషకాహారం.ఈ దుంపలు శరీరానికి కావాల్సిన వేడిని అందిస్తాయి. పిల్లలు, వయోజనులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ దుంపల్లో ఉండే పీచు కార్బొహైడ్రేట్స్ విటమిన్-ఎ, సీతో ఖనిజ లవణాలు శరీరానికి అందిస్తాయి. మొరంగడ్డలను ఉడికించి కొద్దిగా ఉప్పు, మిర్యాల పొడి చల్లుకుని తింటే ఆ మజాయే వేరు. దీంతో చలికాలంలో ఎదురయ్యే సమస్యలను నివారించవచ్చు.



వేరుశెనగలు : వేరుశెనగల్లో విటమిన్-ఈ, బీ3 పుష్కలంగా ఉంటాయి. మోనో శాచ్యురేటెడ్ ఫ్యాట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండెకు మేలు చేస్తాయి. వేరుశెనగ గింజల్లో నూనె శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో తేమను పెంచి చర్మం పొడిబారకుండా కాపాడుతుంది.

శీతాకాలం.. జబ్బులతో ప్రమాదం


మునిపల్లి : శీతాకాలం శరీరాన్ని వణికిస్తోంది. రోజు రోజుకూ చలిపంజా విసురుతోంది. ఉదయం వేళల్లో మంచుకురుస్తూ సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత చలిగాలులు వీస్తున్నాయి. ఇక రాత్రి, తెల్లారే సమయాన బయటకు రాని పరిస్థితి. వారం రోజులుగా పెరిగిన చలితో వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా ఈ కాలంలో జలుబు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధులతో ఇబ్బంది పడతారు. చర్మం పగుళ్లు (ఎగ్జిమా), డెర్మటైటీస్, చుండ్రు, పిటీరియా, సిస్ ఆల్బా, సోరియాసిస్, సిస్ ఆల్బా, సోరియాసిస్, ఫంగల్ ఇన్‌ఫెక్షన్, చిల్‌బ్లెయిన్స్ వంటి వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంది. వృద్ధులు, చిన్నపిల్లల్లో శ్వాసకోస వ్యాధులు, న్యూమోనియా పెరుగుతోంది. ఇందుకు ప్రభుత్వ దవాఖానలకు వచ్చే బాధితుల సంఖ్యే నిదర్శనం, శీతాకాలం వ్యాధులతో చాలా మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారుల సలహాలు, సూచనలు..



తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- శ్వాసకోశ వ్యాధులతో బాధపడే పిల్లలకు తక్షణమే వైద్యం అందించాలి. లేదంటే తీవ్రత పెరిగి న్యుమోనియాగా మారుతుంది. ఇది ప్రాణాంతకం.
- శర్మ పొడిబారకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలి.
- వృద్ధులు, పిల్లలు చలిలో తిరగకుండా చూసుకోవాలి.
- నీరు బాగా తాగాలి. విటమిన్ ఏ, సీ లభించే పండ్ల రసాలు తీసుకుంటే మంచిది.

జాగ్రత్త తీసుకుంటే మేలు



చలికాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. జలుబుతో పాటు వివిధ రకాల జబ్బులు సోకే ప్రమాదముంది. ఈ కాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు త్రీవ ఇబ్బందులు పడుతారు. అలాంటి వారు చలికి తట్టుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. తగు జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరూ ఈ కాలంలో వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

– డాక్టర్ ఎం. గిరిధర్



అధిక మంచు.. ఆరోగ్యానికి ముప్పు

జహీరాబాద్ టౌన్ : ఇటీవలే చలి మరింత పంజా విసురుతోంది. మంచుతో పట్టణాలే తడిసి ముద్దవుతుండగా ఇంకా దట్టమైన అడవులు విస్తరించిన ఉన్న గ్రామీణ ప్రాంతాలలో చలి తీవ్రత జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మంచే కదాని నిర్లక్ష్యం చేస్తే మన ఆరోగ్యంపైనే తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి సమయంలోనే కాస్త జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులను మాత్రం ఈ శీతాకాలంలో కంటికి రెప్పలా కాపాడుకోవడం మంచిది.

జీవక్రియల్లో మార్పు

ఇతర ఋతువుల కంటే శీతాకాలం చాలా భిన్నంగా ఉంటుంది. ఉదయం 7 గంటలైనా సూర్యుడు కనిపించకపోవడం, సాయంత్రం 4 గంటలకే అస్తమిస్తాడు. ఆ తరువాత ఎముకలు కొరికే చలిగాలులతో శరీరంలోని జీవక్రియల్లో మార్పు సంతరించుకుంటుంది. తద్వారా జలుబు, జ్వరంతో పాటు ఇతర శరీర రుగ్మతలతో బాధపడాల్సి వస్తుంది.

గుండెల్లో పెట్టుకోవాలి

60 ఏండ్లు పైబడిన వృద్ధులు వేకువజామున కాలినడకను మానుకోవాలి. ఉదయం 7 గంటల తర్వాత నడక మంచిది. బయటకు వెళ్లాల్సి వస్తే శరీరానికి వెచ్చదనం ఇచ్చే దుస్తులను ఒంటినిండా కప్పుకోవాలి. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారిలో చలికి రక్తనాళాలు కుచించుకుపోయి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. న్యూమోనియా, గొంతు ఇన్ఫెక్షన్లు త్వరగా వస్తాయి. జలుబు చేస్తే నాజల్ అలర్జీ చుక్కలు వేసుకోవడం మంచిది.

చిన్నారులు, గర్భిణులు మరీ జాగ్రత్త

ఈ చలికాలంలో చిన్నారులతో పాటు గర్భిణులు దినచర్యలో మరీ జాగ్రత్తలు పాటించాలి. శీతల పానీయాల జోలికి వెళ్లకూడదు. వీలైనంత పండ్ల రసాలను తీసుకోవాలి.

- గోరువెచ్చని నీరు, తేనె, నిమ్మరసం కలుపుకుని ఉదయాన్నే తాగాలి
- గ్రీన్ టీ రోజుకు మూడుసార్లు తాగొచ్చు.
- చలికాలంలో చిన్న పిల్లలకు ఉదయం 11 గంటల తరువాత స్నానం చేయించాలి.
- చంటి బిడ్డల తలకు నూనె, కళ్లకు కాటుక, ఉగ్గుపాలు వినియోగించవద్దు.



- దోమ తెరలను తప్పనిసరిగా వినియోగించాలి.
- తల స్నానం చేయించాక సాంబ్రాణి పొగ వేయవద్దు, అలా చేస్తే శ్వాసకోస వ్యాధులు వస్తాయి.
- గర్భిణులు 2800 క్యాలరీలు, బాలింతలు 3వేల క్యాలరీల ఆహారం తీసుకోవాలి. మునగాకు కూరలు, క్యారెట్, పాలకూర, బంగాళదుంపలో తగినంత కాల్షియం లభిస్తుంది.

పటాన్‌చెరు
ntnews.com ntsangareddy.com

తల్లీ.. నీ చదువుకు నేను భరోసా..

ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి ■ విద్యార్థి చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ

రామచంద్రాపురం : నిరుపేద కుటుంబానికి చెందిన కె.శ్రావ్య చదువుకు ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి అండగా నిలిచారు. ప్రస్తుతం ఆ విద్యార్థి భెల్‌లోని జ్యోతి విద్యాలయంలో 8వ తరగతి చదువుతుంది. అయితే స్కూల్ ఫీజులు చెల్లించలేని స్థితిలో ఉన్న ఆ విద్యార్థినికి ఎమ్మెల్సీ తానున్నానని ముందుకువచ్చారు. జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా జ్యోతిస్కూల్‌కి వచ్చిన ఎమ్మెల్సీకి శ్రావ్య పరిస్థితిని స్కూల్ టీచర్ వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీ శ్రావ్య చదువుకు అవసరమైన ఖర్చును భరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు శ్రావ్య 8వ తరగతి పూర్తి చేసేందుకు రూ.22వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి అందజేశారు. శ్రావ్య ఎంత వరకు చదువుకుంటే అంత వారకు చదివిస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. ఎమ్మెల్సీ చేసిన సహాకారానికి శ్రావ్య కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.


శ్రావ్య చదువుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి..

మంత్రి కేటీఆర్‌ను కలిసిన వెంకటేశంగౌడ్



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి తారకరామారావును టీఆర్‌ఎస్ జిల్లా యువత అధ్యక్షుడు వెంకటేశంగౌడ్ గురువారం కలిశారు. మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు వెంకటేశంగౌడ్ తెలిపారు. **- జిన్నారం**

ఎమ్మెల్సీ 'శంభీపూర్' జన్మదిన శుభాకంక్షాలు



టీఆర్‌ఎస్‌వీ యువజన విభాగం రాష్ట్ర ఆధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన సందర్భంగా అమీన్‌పూర్ మండల టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడు జాయ నవీన్ గురువారం ఆయనను కలిసి శుభాకంక్షాలు తెలిపారు. కార్యక్రమంలో శివకుమార్ తదితరులు ఉన్నారు. **- అమీన్‌పూర్**

సాయిబాబా ఆలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ



బొల్లారంలోని సాయిబాబా ఆలయంలో గురువారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సాయిబాబా ఆలయ చైర్మన్ కొలను బాల్‌రెడ్డి కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి సాయిబాబా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ ప్రతినిధులు శేషారెడ్డి, విజయ్‌రెడ్డి, ఆలయ పూజారి నాగార్జునాచార్యులు, భక్తులు పాల్గొన్నారు. **- జిన్నారం**

శివదీక్షలు ప్రారంభం



మండలంలోని మాధవరంలో భక్తు లు శివదీక్షలను గురువారం దీక్షలు స్వీకరించారు. అనంతరం స్థానిక హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన సన్నిదానంలో శివునికి పూజలు చేశారు. మహాశివరాత్రి వరకు దీక్షలు ఉంటాయని సురేందర్‌గౌడ్ తెలిపారు. **- జిన్నారం**

టీపీయూఎస్ బలోపేతానికి కృషి చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీపీయూఎస్ నాయకులు

జిన్నారం: టీపీయూఎస్ బలోపేతానికి కృషి చేయాలని టీపీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనంపల్లి కమల్ అన్నారు. గురువారం గడ్డపోతారంలో నిర్వహించిన జిన్నారం మండల టీపీయూఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో టీపీయూఎస్ కమిటీలు వేసి బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నగేశ్, పొలయ్య, రాజు, నరేశ్, శ్రీనివాస్, వాని తదితరలు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ...

తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం స్థాపించి పది సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈనెల 7వ తేదీన హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు లలిత కళాతోరణంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు టీపీయూఎస్ మండల ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను గురువారం సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు ప్రైవేట్ టీచర్లు, ఉద్యోగులు, కార్మికులు హాజరు కావాలని కోరారు.

బొల్లారం మోత్కుల కుంటలో

వ్యర్థాలు పోస్తుండగా అడ్డుకున్న స్థానికులు



కుంటలో పోసిన వ్యర్థాలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ సాయిరాం

జిన్నారం : మండలంలోని బొల్లారంలో బాలాజీనగర్ కాలనీ సమీపంలో ఉన్న మోత్కుల కుంటలో పరిశ్రమల నుంచి వ్యర్థాలను తెచ్చి పారబోస్తూ కుంటను పూడ్చేస్తున్నారు. ట్యాం కర్లు, టిప్పర్ల ద్వారా వ్యర్థాలు తెచ్చి మోత్కుల కుంటలో పోసి కుంటను రోజురోజుకు తగ్గిస్తున్నారు. గత కొన్ని రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా వ్యర్థాలు పారబోస్తుండడంతో సుమారు పది ఎకరాల వరకు ఉన్న కుంట విస్తీర్ణం తగ్గిపోతున్నది. కాగా గురువారం మధ్యాహ్నం పరిశ్రమల నుంచి స్లడ్జ్ తీసుకువచ్చి కుంటలో పోస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వి.హన్మంత్‌రెడ్డి వచ్చి కుంటలో వ్యర్థాలు పారబోస్తుండడాన్ని గుర్తించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వెంటనే బొల్లారం పోలీసులకు ఫోన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎస్‌ఐ సాయిరాం వచ్చి కుంటలో పారబోస్తున్న వ్యర్థాలను పరిశీలించారు. ట్యాంకర్ ఫొటోలను, వ్యర్థాల ఫొటోలను తీసుకొని ట్యాంకర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో చెరువు, కుంటలను తిరిగి బాగు చేస్తుంటే బొల్లారంలో మోత్కుల కుంటను పూడ్చి కబ్జా చేసేందుకు కొందరు యత్నిస్తున్నారని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై తహసీల్దార్‌కు, ఆర్‌డీవోకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

శబరియాత్ర బయలుదేరిన స్వాముల

జిన్నారం : మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాము లు గురువారం శబరి యాత్ర బయలుదేరారు. ఉదయం సన్నిధానంలో అయ్యప్ప పూజలు నిర్వహించిన అనంతరం ఇరుముడులు కట్టుకున్నా రు. కార్యక్రమాన్ని వీక్షించేందుకు గ్రామస్తులు హాజరయ్యారు.

బీరంగూడ ఆలయంలో

కొబ్బరి కాయల అమ్మకానికి వేలం


ఆలయంలో వేలం పాట నిర్వహిస్తున్న పాలక మండలి

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో కొబ్బరి కాయలు, పులిహోర, పూజ సామగ్రి అమ్మకం, సైకిల్ స్టాండ్ నిర్వహణకు దేవాలయ పాలక మండలి ఆధ్వర్యంలో గురువారం వేలం నిర్వహించారు. అందుకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఉదయ్‌భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం నిర్వహించిన వేలంలో ఒక సంవత్సరం అమ్మకం కోరకు లడ్డుపులి హోరకు 4,05,000 లక్షలకు విశ్వనాథం, కొబ్బరికాయల అమ్మకానికి అమీన్‌పూర్‌వాసి వేణు 5,05,000లకు దక్కించుకున్నారు. జాతర సమయంలో వారం రోజుల పాటు సైకిల్ స్టాండ్ నిర్వహణకు 95000 వేలకు తలారి రాములుకు వేలం పాటలో దక్కింది. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ నర్సింహారెడ్డి, పాలక మండలి సభ్యులు రవీందర్‌రెడ్డి,కాలప్ప, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రకాశ్, యాదగిరి, ప్రహ్లాద్, జ్యోతి, ఎంపీటీసీలు మల్లేశ్, అనిల్, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఈత చెట్ల దహనంపై పోలీసులకు ఫిర్యాదు

జిన్నారం: జిన్నారం శివారులోని పెంచుతున్న ఈత చెట్లు బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. గురువారం ఉదయం ఈత వనానికి వెళ్లిన జిన్నారం గౌడ కులస్తులు కాలిపోయిన ఈత చెట్లను చూసి నిర్ఘాంతపోయారు. ఇది కావాలనే చేసిన పని అని అన్నారు. ఈత చెట్ల దహనంపై జిన్నారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రెండు గ్రామాల్లో గ్రామసభలు

జిన్నారం : మండలంలోని రెండు గ్రామాలలో గురువారం గ్రామసభలు జరిగాయి. బొల్లారంలో సర్పంచ్ రోజరాణి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో పంచాయతీ ఈవో మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. అలాగే వివిధ కాలనీలలో చేపట్టే అభివృద్ధి పనుల గురించి సర్పంచ్ రోజారాణి తెలిపారు. అలాగే పునరావాస కాలనీలో దాచారం గ్రామసభను సర్పంచ్ జ్యోతి అధ్యక్షతన జరిగింది. పునరావాస కాలనీలో మౌలిక వసతులను కల్పించాలని కాలనీవాసులు కోరారు. కాలనీ ప్రజల సమస్యలను నమోదు చేసుకున్న కార్యదర్శి ఉన్నతాధికారులకు సమస్యలను విన్నవిస్తామని చెప్పారు.

గోవాలో క్రిష్టారెడ్డిపేటవాసులతో స్థానికుల ఘర్షణ

15మందిపై కేసులు నమోదు

పటాన్‌చెరు రూరల్, నమస్తే తెలంగాణ : గోవాలో కొత్త ఏడాదిని జరుపుకునేందుకు బయలుదేరిన 15మందిపై పోలీసు కేసులు నమోదు అయ్యాయి. అమీన్‌పూర్ మండలంలోని క్రిష్టారెడ్డిపేటకు చెందిన పలువురు గోవా యాత్రకు మిని బస్సులో కొత్త ఏడాది సంబురాల కోసం వెళ్లారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి ఓ రెస్టారెంట్ వద్ద హోటల్ సిబ్బందితో వాగ్వాదం జరిగింది. అది చిలికిచిలికి గాలివానగా మారడంతో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఘర్షణలో కొందరికి గాయాలయ్యాయి. స్థానికులు హోటల్ సిబ్బందికి మద్దతుగా నిలిచారు. గాయాలకు గురైన రెస్టారెంట్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసు కేసులు నమోదు చేశారు. కలన్‌గూట్, నార్త్ కోస్టల్ గోవా పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. గాయాలకు గురైన వారికి అక్కడ గోవా మెడికల్ కళాశాల దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పలువురు నాయకులు కేసు విషయం తెలియడంతో గోవా చేరుకున్నారు. భాష సమస్యతోనే స్థానికులతో గొడవలు జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

వృద్ధురాలికి ఫ్రెండ్స్ యూత్ సాయం

గుమ్మడిదల : వృద్ధురాలకు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఆర్థిక సాయం అందించారు. గురువారం మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు మహేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ సభ్యులు కలిసి ఆ గ్రామానికి చెందిన వృద్ధురాలకు రూ.10 వేల ఆర్థిక సాయమందించారు.

పొదుపే మంత్రం





- యాసంగికి సింగూరు నుంచి సాగునీరు
- సింగూరు కింద 37,500 ఎకరాలు, ఘనపురం ఆనయకట్టు కింద 23,125 ఎకరాలకు
- విడుతల వారీగా నీటి విడుదలకు ఏర్పాట్లు
- నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారుల విజ్ఞప్తి
- ఆరుతడి పంటల సాగుమేలని సూచన
- ఘనపురానికి నీటి విడుదల షురూ...

లిఫ్టు యంత్రాలతో సాగుకు సింగూర్ నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

పొదుపుగా వాడుకోవాలి....



ఈ యాసంగిలో సింగూరు ప్రాజెక్టు నుంచి సింగూరు, ఘనపురం ఆయకట్టుకు సాగునీరందించడానికి ఏర్పాట్లు చేశాం. నీటి విడుదల కూడా మొదలైంది. విడుతల వారీగా (వారం విడిచి వారం) పంటలకు నీరు వదులుతాం. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి. నీటిని వృథా చేయడం ద్వారా ఇతరుల పంటలు ఎండుతాయని రైతులు గుర్తించాలి. రైతులంతా ఆరుతడి పంటలు సాగుచేసుకుంటే మంచిది. సింగూరు కింద 2 టీఎంసీలు, ఘనపురానికి 8 విడుతలుగా 2.4 టీఎంసీలు విడుదల చేస్తాం. నీటి విలువను తెలుసుకుని తమ పంటలకు సరిపోయే నీటిని మాత్రమే వాడుకోవాలని రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి.

– పద్మారావు, ఎస్ఈ నీటిపారుదల శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా

సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి : రైతుల సంక్షేమమే ధ్యేయంగా సింగూరు ప్రాజెక్టు నుంచి సాగునీరందిస్తున్నది సర్కారు. పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు నుంచి ఈ యాసంగికి అందోల్ నియోజకవర్గంలో 37,500 ఎకరాలకు, మెదక్ జిల్లా ఘనపురం ఆయకట్టు కింద 23,125 ఎకరాలకు సాగునీరందించనున్నారు. అందోల్‌కు బుధవారం ఎమ్మెల్యే బాబూమోహన్ నీటిని విడుదల చేయగా గురువారం ఘనపురానికి 0.35 టీఎంసీల నీటిని విడుదల చేశారు అధికారులు. కాగా వారం విడిచి వారం పంట చేతికందే వరకు నీటి విడుదలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 29.9 టీఎంసీల సామర్థ్యం కలిగిన సింగూరు ప్రాజెక్టులో ప్రస్తుతం 15 టీఎంసీల వరకు నీరున్నది. ప్రాజెక్టు నుంచి అందోల్ నియోజకవర్గానికి 2 టీఎంసీలు, ఘనపురం ఆయకట్టుకు 2.4 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుని తమ పంటలను కాపాడుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరుతున్నారు. ఆరుతడి పంటలు సాగుచేసుకోవాలని నీటిపారుదల శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ఈ పద్మారావు కోరారు.

37,500 ఎకరాలకు సాగునీరు...

యాసంగికి సింగూరు ప్రాజెక్టు నుంచి పుల్కల్, అందోల్ మండలాల్లోని 37,500 ఎకరాలకు సాగునీరందించడానికి నీటిపారుదల శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ బుధవారం ప్రాజెక్టు నుంచి నీటిని ఆయకట్టుకు విడుదల చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది యాసంగిలో ప్రాజెక్టు నుంచి రెండు మండలాల్లో 90 వరకు చెరువులను నింపి అందులోని 40 వేల ఎకరాలకు సాగునీరందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా దాదాపు అంతే మొత్తంలో నీరు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆయకట్టుకు 2 టీఎంసీల నీటి కేటాయింపు ఉన్నది. ఈ మొత్తం నీటిని పంటల చేతికొచ్చే వరకు విడుతల వారీగా విడుదల చేయనున్నారు. వారం విడిచి వారం నీటిని విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ఆయకట్టు రైతులకు సమాచారం అందించారు. నీరు వృథా కాకుండా చూసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనపురానికి 2.4 టీఎంసీలు....

సింగూరు ప్రాజెక్టులో ఉన్న కేటాయింపుల ప్రకారం ఈ యాసంగికి ప్రాజెక్టు నుంచి మెదక్ జిల్లాలోని ఘనపురం ఆయకట్టుకు 2.4 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నారు. ఈ నీటి ద్వారా 23,125 ఎకరాలు సాగులోకి రానున్నది.గురువారం ప్రాజెక్టు 6,7 గేట్లు 1.5 మీటర్ల ఎత్తుఎత్తి 0.35 టీఎంసీల నీటిని ఘనపురం ఆనకట్టుకు విడుదల చేశారు. 8 విడుతలుగా మొత్తం 2.4 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నారు. వారం విడిచి వారం నీటిని వదులనున్న నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాల్సి ఉంటుంది. ఉన్న నీటిని వృథాకాకుండా చూసుకోవాల్సిన బాధ్య తప్పై కూడా రైతులపై ఉన్నది. ఆరుతడి పంటలు వేసుకోవడం ద్వారా కొంత వరకు నీటి వినియోగం తగ్గించుకోవచ్చునని అధికారులు సూచిస్తున్నారు.

సింగూర్ నుంచి ఘనపూర్‌కి నీటి విడుదల

పుల్కల్ : సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆయకట్టుకు గురువారం నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు 6,7 గేట్ల ద్వారా 0.3 టీఎంసీల నీటిని, జెన్‌కో ద్వారా 1,460 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ బాలగణేశ్ గేట్లకు ప్రత్యేక పూజలు చేసి హైడ్రాలిక్ ద్వారా గేట్లను పైకి ఎత్తి నీటిని విడుదల చేశారు.

ఘనపూర్ ఆయకుట్టుకు ఒప్పందం ప్రకారం సింగూర్ ప్రాజెక్టు నుంచి 4 టీఎంసీల నీటిని విడుదల చేయాలి. అందులో భాగంగా యాసంగికి ఘన్‌పూర్ ఆయకట్టు రైతులకు రెండు టీఎంసీ నీటిని కేటాయించారు. నీటి పారుదల శాఖ సీఎన్‌సీ అధికారుల ఆదేశాను సారం ఘనపూర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. సింగూర్ ప్రాజెక్టు నీటి విడుదల చేయడం వల్ల ఘనపూర్ ఆయకట్టు కింద యాసంగిలో సాగవుతున్న 20 వేల ఎకరాలకు జీవం పోసినట్లయింది. వరినార్లు వేసుకుని దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు సింగూర్ నీరు విడుదలతో యాసంగి సాగు జోరందుకుంటుంది.

జెన్‌కో ద్వారా 1,460 క్యూసెక్కులు..

ఘనపూర్ ఆయకట్టుకు సింగూర్ ప్రాజెక్టు నుంచి 0.3 టీఎంసీల నీటిని విడుదల చేయడమే కాకుండా జల విద్యుత్ కేంద్రం నుంచి టర్బాయిన్ల ద్వారా 1,460 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ నీటితో 0.11 ఎంయూల విద్యుత్ ఉత్పత్తి చేస్తామని జెన్‌కో అధికారులు తెలిపారు. ఘనపూర్ ఆయకట్టుకు గేట్ల ద్వారా నీరు విడుదల చేయడంతో ప్రాజెక్టు వద్ద పర్యాటకులు సందడి చేశారు.



నిబంధనల ప్రకారమే చెల్లింపులు



రైతును వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్‌డీవో శ్రీనివాస్‌రెడ్డి

అందోల్, నమస్తే తెలంగాణ : జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులతో సంగారెడ్డి ఆర్‌డీవో శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. గురువారం జోగిపేటలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి అందించిన నోటీసులలో ఏమైనా తప్పు, ఒప్పులుంటే, వాటిని సరిచేసేందుకు రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కంది నుంచి నాందేడ్–ఆకోలా 161 జాతీయ రహదారిని నాలుగులైన్లుగా విస్తరించేందుకు కేంద్రం అనుమతినిచ్చిందని, ఈ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ చేయడం జరిగిందన్నారు. రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి నోటీసులను అందివ్వడం జరిగిందని, నోటీసులలో ఏమైనా తప్పు, ఒప్పులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండల పరిధిలోని అందోల్, సంగుపేట, డాకూర్, ఎర్రారం, రాంసానిపల్లి గ్రామాల శివారుల మీదుగా నాలుగులేన్ల విస్తరణ రహదారి వెళ్తుందన్నారు. ఆయా గ్రామాలకు సంబంధించి 196 మంది రైతులకు గాను 60 ఎకరాల భూమి రహదారి విస్తరణకు అవసరమైనట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. భూములు కోల్పోతున్న వారందరికీ నోటీసులను జారీ చేయడం జరిగిందని, వాటిలో ఏమైనా తప్పులుంటే సవరణ చేసేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో రహదారి విస్తరణలో భూమితో పాటు బోరు మోటర్ కూడా పోతుందని, ప్రభుత్వం పరిహారం అందించడం కంటే కొత్తగా బోరుమోటర్‌ను వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడికి వచ్చిన రైతులు కొందరు తెలిపారు. 2013 జీవో ప్రకారం ప్రభుత్వ పరంగా పరిహారం మాత్రమే వస్తుందని ఆర్‌డీవో తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ పీడీ రెడ్డయ్య, టెక్నికల్ మేనేజర్ ఇందుమతి, ఖుర్షిద్ ఆలీ, తహసీల్దార్ నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య, వీఆర్‌వో వినోద్, గంగారాం, నర్సింహులు తదితరులు ఉన్నారు.

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణమే లక్ష్యం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

అందోల్, నమస్తే తెలంగాణ : మండలాన్ని సంపూర్ణ పారిశుద్ధ్య మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులందరూ సహకరించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. గురువారం జోగిపేటలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షురాలు సీహెచ్.విజయలక్ష్మి వెంకటేశం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల స్థాయి వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో శాఖపరమైన అభివృద్ధి పనులను గురించి సభ్యులకు తెలియజేశారు. మండలంలో ఐహెచ్‌హెచ్‌ఎల్ పథకం కింద 64 శాతం మరుగుదోడ్ల నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, వందశాతం పూర్తిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లాలోనే ఉత్తమ మండలంగా గుర్తింపు వచ్చే విధంగా తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. గ్రామాల్లో రేషన్ బియ్యం సక్రమంగా అందించడం లేదని, ఆన్‌లైన్ పనిచేయడం లేదని, వేలిముద్రలు సరిగ్గా రావడం లేదని అన్నాసాగర్ సర్పంచ్ రాములు, డాకూర్ ఎంపీటీసీ సభ్యుడు రమేశ్ గౌడ్‌లు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ నెల 15వ తేదీ తరువాత ఎలాంటి సమస్యలు ఉండవని తహసీల్దార్ నాగేశ్వరరావు తెలిపారు. సమావేశంలో వైస్.ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీ శ్యామమ్మ భూమయ్య, ఏంఈవో కృష్ణ, డాక్టర్ నృపేన్ చక్రవర్తి, సర్పంచ్‌లు రాములు, నర్సింహులు, రజిత శ్రీనివాస్ రెడ్డి, నాగమణి, మాణమ్మ, బీరప్ప, ఎంపీటీసీలు రమేశ్ గౌడ్, సంగీత, కాళీదాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలపై అవగాహన

జహీరాబాద్ రూరల్: ఆర్థిక స్తోమత లేని పేద మధ్యతరగతి విద్యార్థినిలు డిగ్రీ వరకు చదివి ఉన్నత చదువులకు వెళ్లలేక మధ్యలో చదువు ఆపేసుకుని బాధపడే విద్యార్థినిలకు యూనైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రొగ్రాం (యూఎన్‌డీపీ) దిశ, ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని క్రైయిన్ ప్రోజెక్టు మేనేజర్ ప్రసూన తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు అవగాహన నిర్వహించారు. కళాశాల నుంచి 80 మంది విద్యార్థినిలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రైవేటు రంగ సంస్థలైన పరిశ్రమల్లో లేదా ప్రత్యామ్నాయ విద్యా సంస్థల్లో అలాగే వ్యవసాయ రంగ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థినిల అభీష్టం మేరకు వారి వారి రంగాల్లో ఎంపికైన విద్యార్థినిలకు ఉచితంగా 15 రోజులు శిక్షణ, ఉచిత వసతి సౌకర్యాలు ఇవ్వడం జరుగతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, జలీల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఆస్తినష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలి


నిర్మాణాన్ని కూల్చివేసిన దృశ్యం

సంగారెడ్డి మున్సిపాలిటీ: మల్కాపూర్ చింతల్ సమీపంలో గల సర్వే నెంబర్ 395లో 300 గజాల స్థలంను చన్నయ్య తండ్రి లక్ష్మయ్య జీపీఏ వారి వద్ద నుంచి కొనుగోలు చేసి, 2011లో మున్సిపల్ పర్మిషన్‌తో రెండు షాపులు నిర్మాణం చేశామని చంద్రయ్య భార్య ఎం. లలితాబాయి తెలిపారు. ఈ మేరకు గురువారం కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ వారు షటర్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చి 4-7-8/24/5/బి/1 హౌజ్ నెంబర్‌ను కేటాయించారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మున్సిపాలిటీకి పన్నులు కడుతున్నామని, 2012లో ఎండీ.అమీనోద్దీన్, తండ్రి షాబోద్దీన్ అనే వ్యక్తి తమ ప్లాట్‌ను కబ్జాకు వచ్చి తన కుమారుడిపై దాడి చేసి గాయపరిచారని తెలిపారు. పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించామని 172/2012తో ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. కబ్జాదారుడు కోర్టులో కేసు వేయగా 2014లో కోర్టు తమకు తీర్పునిచ్చిందని తెలిపారు. కోర్టు తీర్పు ఇచ్చినప్పటి నుంచి ఎండీ అమీనుద్దీన్ తనపై బెదిరింపులు ప్రారంభించాడని ఆందోళన వ్యక్తం చేశారు. స్థలం వైపు వస్తే చంపేస్తానని బెదిరింపులు చేస్తూ నానా గొడవలు సృష్టిస్తున్నాడని, తన స్థలంలో కట్టుకున్న షాప్‌లను కూల్చివేసి ఆస్తినష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని, తాను ఇల్లు నిర్మించుకోవడానికి రక్షణ కల్పించాలని ఆమె కోరారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి


మాట్లాడుతున్న సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి

కొండాపూర్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలను జనవరి 26వ తేదీ లోపు పూర్తి చేయాలని మల్కాపూర్ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మల్కాపూర్‌లోని పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల వేగం పెంచి త్వరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. జనవరి 26 వరకు పూర్తి చేసి గ్రామంతో పాటు కొండాపూర్ మండలాన్ని బహిరంగ రహిత మల విసర్జన మండలంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు. మల్కాపూర్ గ్రామాన్ని సంగారెడ్డి మున్సిపాలిటీలో కలుపుతారని వచ్చిన పుకార్లను గ్రామస్తులు నమ్మొద్దని, ఎట్టి పరిస్థితులలో మల్కాపూర్‌ను సంగారెడ్డి మున్సిపాలిటీలో కలవనీయమని పంచాయతీ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మాణం చేశామన్నారు. కార్యక్రమంలో ఈవో పీఆర్డీ నాగేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ రాములు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, విజయబ్యాంకు మేనేజర్, వార్డు మెంబర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రేపు ఉద్యోగమేళా

సంగారెడ్డి చౌరస్తా: గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు కంపెనీలలో పని చేసేందుకు ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక బైపాస్ రోడ్డులోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో ఉద్యోగమేళా నిర్వహించనున్నట్టు డీఆర్డీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో క్లిక్ టూ క్లీనిక్ సంస్థలోని 200 ఖాళీలకు గాను హైదరాబాద్‌లో పని చేసేందుకు 18 -28 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులన్నారు. ఏఎన్ఎం, ఎంపీహెచ్‌డబ్ల్యూ, జీఎన్ఎం, బీఎస్సీ నర్సింగ్ చదివి ఉండాలన్నారు. అదేవిధంగా సదాశివపేటలోని నిపుణ్ సర్వీసెస్‌లో పని చేసేందుకు 40 ఖాళీలకు గాను 35 ఏండ్లలోపు వారు హౌజ్ కీపింగ్‌కు ఏడో తరగతి, హెల్పర్లుగా పదో తరగతి. ఫిట్టర్స్, ఫోర్క్ లిఫ్ట్ డ్రైవర్స్, ఎలక్ట్రీషియన్ల కోసం ఐటీఐతో పాటు రెండేళ్ల అప్రెంటీస్ అనుభవం ఉండాలన్నారు. పూర్తి ధ్రువ పత్రాలు, ఫొటోలతో హాజరుకావాలన్నారు. వివరాలకు 9000258266ను సంప్రదించాలన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి స్థలం పరిశీలన



ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ, ఆర్డీవో

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: జహీరాబాద్ పట్టణంలో నివాసం ఉన్న పేదలకు డబల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేసేందుకు జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు స్థలాన్ని పరిశీలించారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఐడీఎస్ఎంటీ కాలనీ సమీపంలో ఉన్న స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. సర్వే 159లో ఉన్న 10 ఎకరాల స్థలంను డబల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డీవో అబ్దుల్ హమీద్, జహీరాబాద్ తహసీల్దార్ గీత, నాయబ్ తహసీల్దార్ దశరత్, ఆర్ఐ షఫీయోద్దీన్, వీఆర్వో అరుణ్‌కుమార్‌లు ఉన్నారు.

షెడ్‌నెట్ కూరగాయల నారుతో అధిక దిగుబడి

నాణ్యమైన కూరగాయల మొక్కల పెంపకంలో గుమ్మడిదల రైతులు

గుమ్మడిదల : షెడ్‌నెట్‌లో కూరగాయల నారు పెంపకం ద్వారా మంచి దిగుబడి సాధించడమే కాకుండా రైతులకు లాభాల వైపు తీసుకుపోతున్నాయి. వానాకాలం, యాసంగి సీజన్లో రైతులు తా ము సాగు చేసుకునే కూరగాయల నారును షెడ్‌నెట్‌లో పెంచిన అనంతరం తమ పంట పొలాల్లో నాటుకుంటున్నారు. దీని ద్వారా మంచి రాబడి వస్తుందని గుమ్మడిదల రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలోనే గుమ్మడిదల, అనంతారం, కొత్తపల్లి, నల్లవల్లి, రాంరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, నాగిరెడ్డిగూడెం, కానుకుంట గ్రామాల్లో రైతులు కూరగాయల పంటలను పండించుటలో మంచి నైపుణ్యం పొందారు. సాధారణంగా కూరగాయల నారు పెంచడానికి పొలంలో దుక్కిలుచేసుకుని అందులో వివిధ రకాల కూరగాయల విత్తనాలు వేసి నారును సిద్ధం చేస్తారు. దీని వల్ల వానాకాలం సీజన్‌లో వానలకు, చలి కాలంలో చలికి విత్తనాలమడి విత్తనాలు సరిగా మొలకెత్తవు. మొలకెత్తిన నారు దశలో సరైన ఎరువులు, భూసారం సరిగా లేక పూతకాత దశలో సరైన పంట లేక కాయక రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. దీంతో ఇక్కడి రైతులు షెడ్‌నెట్ ద్వారా కూరగాయల నారు పెంచుతున్నారు. నాణ్యమైన నారు పెంచడంలో షెడ్‌నెట్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీంతో రైతులు ఏ కూరగాయల నారు కావలసిన కూరగాయల నారును షెడ్‌నెట్ యజమానుల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నా రు. దీని వల్ల నాణ్యమైన కూరగాయల నారు పొందడమే కాకుం డా పొందిన నారును సాగు చేసుకోవడం వల్ల మంచి దిగుబడి వస్తుందని ఇక్కడి రైతులు పేర్కొంటున్నారు. షెడ్‌నెట్‌లో నారు వల్ల నాణ్యమైన నారు పొందడమే కాకుండా విత్తన శుద్ధి చేసిన విత్తనాలతో నారు పెంచడంతో పూతకాత దశలో తెగుళ్లు సోకే ప్రమాదం చాల తక్కువ. విత్తనాలు వృథా కాకుండా నాణ్యమైన భూసారంలో ట్రేలలోని గళ్లలో విత్తనాలు వేసి పెంచడం ద్వారా వందశాతం మొలకెత్తుతాయి. ఉద్యానవనశాఖ అధికారుల సూచనల మేరకు షెడ్‌నెట్ ద్వారా కూరగాయల నారు తయారు చేసుకోవడం వల్ల రైతులకు మంచి లాభాలు కలుగుతాయని రైతులందరూ షెడ్‌నెట్ ద్వారా నారును తయారు చేసుకుని పంటలను సాగు చేసుకుంటున్నారు. షెడ్ నెట్ ద్వారా పెంచిన నారు మొక్కలను ఒక్క మొక్కకు రూపాయి చొప్పున రైతులు షెడ్ నెట్ యజమానులకు చెల్లిస్తున్నారు. విత్తనాల కోసం బారులు తీరడం, కాలం వృథా చేసుకోవడం వంటి సమస్యలు లేకుండా నేరుగా షెడ్ నెట్ ద్వారా వివిధ రకాల కూరగాయల నారును పొంది మంచి దిగుబడి తీస్తున్నారు ఇక్కడి రైతులు.



షెడ్‌నెట్‌లో పెంచుతున్న కూరగాయల నారు

షెడ్‌నెట్ ద్వారా నారు మంచి దిగుబడికి తీయవచ్చు



షెడ్‌నెట్ ద్వారా కూరగాయల నారు నాటుకుంటే మంచి దిగుబడి సాధించవచ్చు. తెగుళ్లు సోకే అవకాశం ఉండదు. సాధారణంగా నారుమడిని తయారు చేసుకోవడం వల్ల కొన్ని సందర్భా ల్లో విత్తనాలు విత్తుకోక నష్టపోయే ప్రమాదం ఉంది. చలికి విత్తనాలు మొలకెత్తవు. అదే షెడ్‌నెట్ ద్వారా కూరగాయల నారు తయారు చేసుకోవడం వల్ల నాణ్యమైన నారుతో పాటు విత్తనాలు వృథా కావు. నారు దశలో అన్ని సోషకాలతో నారు తయారు కావ డం వల్ల కాత పూత బాగా కాసి మంచి దిగుబడి సాధించవచ్చు. షెడ్‌నెట్ వేసుకోవడానికి రైతులకు సబ్సిడీలు ఇస్తున్నాం. వివరాలకు ఉద్యానవనశాఖ అధికారులకును సంప్రదించాలి. **– శైలజ, ఉద్యానవనశాఖ అధికారిణి పటాన్‌చెరు**

షెడ్‌నెట్ నారుతో తెగుళ్లు సోకవు



షెడ్‌నెట్ నారుతో కూరగాయలను సాగు చేసుకోవడం వల్ల తెగుళ్లు సోకవు, మంచి దిగుబడి సాధించవచ్చు. కాతపూత బాగా కాస్తుంది. రైతులు నష్ట పోకుండా ఉంటుంది. నాణ్యమైన నారుతో మంచి దిగుబడి సాధించవచ్చు. షెడ్‌నెట్ ద్వారా నారు రైతులకు ప్రయోజనకరంగా ఉటుంది. మంచి లాభాలు పొందవచ్చు. ప్రభు త్వం షెడ్‌నెట్ ద్వారా నారు పొందే విధంగా చేయాలి. దీని వల్ల రైతులకు మంచి ప్రయోజనం కలుగుతుంది. **– శ్రీనివాస్‌రెడ్డి, రైతు, గుమ్మడిదల**

రాష్ట్ర స్థాయికి 16 ప్రాజెక్టులు ఎంపిక

డిగ్రీ విద్యార్థులను ప్రోత్సహించేందుకే జిజ్ఞాస

తారా కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న తారా కళాశాల, జిల్లా ఐడీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్‌కుమార్ (ఫైల్)

సంగారెడ్డి చౌరస్తా : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించి జిల్లా నుంచి మొత్తం 16విద్యార్థి ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారి ఆలోచనల్లో మార్పును తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నుంచి జిజ్ఞాస కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం విధితమే. ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు గత నెల 8న జిల్లాలో నిర్వహించిన జిజ్ఞాస పోటీలలో 16 స్టూడెంట్ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. జిల్లాలోని ఆయా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి మొత్తం 75ప్రాజెక్టులు నమోదు కాగా 55ప్రాజెక్టులు తారా కళాశాలలో నిర్వహించిన ప్రదర్శన పోటీలలో పాల్గొన్నాయి. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థుల ప్రాజెక్టులకు పది మార్కుల చొప్పున కేటాయించగా ప్రాజెక్టుకు సంబంధించిన మిగతా అన్ని అంశాలలో పరిశీలించిన అనంతరం 16సబ్జెక్టులలో 16ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు ఇలా ఉన్నాయి. ఆంగ్లంలో ఇన్‌ఫ్లూయెన్స్ ఆఫ్ మదర్ టంగ్ తెలుగు ఆన్ ఇంగ్లీషు లాంగ్వేజ్ ప్రొనౌన్సియేషన్ ఎ స్టడీ అనే అంశంపై పటాన్‌చెరు ప్రభుత్వ కళాశాలకు చెందిన ప్రాజెక్టు ఎంపికైంది. అదే విధంగా తెలుగులో వర్నగల్ వైభవం అనే అంశంపై సంగారెడ్డి తారా కళాశాల ప్రాజెక్టు, హిందీలో హిందీ భాష ఉసికి ఉపభాష్యం ఔర్ బోలియే అనే అంశంపై సదాశివపేట ప్రభుత్వ కళాశాల, ఉర్దూలో ఎఫెక్టీవ్ లర్నింగ్ ఆఫ్ ఉర్దూ/యూసింగ్ మోడ్రన్ టెక్నాలజీ అనే అంశంపై జహీరాబాద్ ప్రభుత్వ కళాశాల, మైక్రోబయోలజీలో ప్రొడక్షన్ అండ్ మాస్ కల్టివేషన్ ఆఫ్ ఏ బయో ఫర్టీలైజర్ అనేబిన, అజోల్లా ఆఫ్ ఇట్స్ యూస్ యాస్‌ఏ ఫొడర్ అంశంపై సంగారెడ్డి తారా డిగ్రీ కళాశాల, జువాలజీలో హిమోగ్లోబిన్ లెవల్స్, ఎ. కంపారిజన్ ఆఫ్ డె స్కాలర్స్ అండ్ హాస్టల్స్ స్టూడెంట్, గణితంలో ద మ్యాథమెటిక్స్ ఆఫ్ ద రుబిక్స్ క్యూబ్, రసాయనశాస్త్రంలో సింతసిస్, స్ట్రక్చరల్ ఎలుసిడియేచర్ ఆఫ్ న్యూ ఇస్రోగ్జజోల్ డెలివేటీవ్స్ అండ్ ఇట్స్ యాంటీ బ్యాక్టీరియల్ యాక్టివిటీ, చరిత్రలో సిగ్నిఫికెన్స్ ఆఫ్ తెలంగాణ ఫోర్ట్, అర్ధశాస్త్రంలో మహిళా సాధికారత, స్వయం సంఘాల పాత్ర, రాజనీతి శాస్త్రంలో బాలల హక్కులు సంరక్షణ, వాణిజ్య శాస్త్రంలో మొత్తం మూడు ప్రాజెక్టులకు గాను మొదటి విభాగంలో ఇన్వెస్ట్‌మెంట్ బిహేవియర్ ఆఫ్ రూరల్ ఏరియా ఇన్వెస్టరీ అనే అంశాలపై సంగారెడ్డి తారా డిగ్రీ కళాశాల, భౌతిక శాస్త్రంలో ఇంపాక్ట్ స్టడీ ఆఫ్ లేజర్ ట్రీట్‌మెంట్ అనే అంశంపై పటాన్‌చెరు ప్రభుత్వ కళాశాల, రెండో విభాగంలో ఏ స్టడీ ఆఫ్ బ్రాండ్ అవేర్‌నెస్ ఆఫ్ హీరో హోండా ఫ్యాషన్ బైక్ అంశంపై జహీరాబాద్ ప్రభుత్వ కళాశాల, మూడో విభాగంలో డిజిటల్ పేమెంట్స్ అనే అంశంపై సంగారెడ్డి తారా డిగ్రీ కళాశాల ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి.

సృజనాత్మకత వెలికితీసేందుకే...



యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే జిజ్ఞాస పోటీలు నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడు లేని విధంగా గతేడాది నుంచి యువతరంగంలో భాగంగా ఈ జిజ్ఞాస కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నది. అయితే ప్రతి ఏడాది ప్రారంభమైన ఈ జిజ్ఞాసలో కేవలం ఐదు అంశాలకు మాత్రమే అవకాశం లభించింది. విద్యార్థుల నుంచి వచ్చిన అపూర్వ స్పందన కారణంగా ఈసారి 16సబ్జెక్టుల్లో ఈ ప్రాజెక్టులు రూపొందించడం సంతోషంగా ఉంది. జిల్లాలోనే అత్యధికంగా 11ప్రాజెక్టులు మా కళాశాల నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది.

– రాజేందర్‌కుమార్, తారా, జిల్లా ఐడీ కళాశాల ప్రిన్సిపాల్

విద్యార్థులను ప్రోత్సహించేందుకే...



విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహించేందుకు వీలుగా జిజ్ఞాస పోటీలు నిర్వహించడం హర్షించదగిన విషయం. జిల్లాలో గెలుపొందిన ఆయా ప్రాజెక్టులు ఈ నెల మూడో వారంలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీలలో పాల్గొననున్నాయి. ఒక్కో ప్రాజెక్టులో ఐదు మంది విద్యార్థుల చొప్పున ప్రాజెక్టులను ప్రదర్శించి తమ ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరిస్తారు. తమదైన ప్రతిభను ప్రధర్శించి రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందాలన్నదే మా ఆకాంక్ష. విద్యతో పాటు విభిన్న రంగాల్లో విద్యార్థులు రాణించేందుకు నిర్వహిస్తున్న ఈ ఆలోచనాత్మక ప్రాజెక్టుల ప్రధర్శన అభినందనీయం.

– డాక్టర్ జ్యోత్స్న, జిజ్ఞాస జిల్లా సమన్వయకర్త

స్వయం ఉపాధికి సబ్సిడీ నిధులు మంజూరు

సంగారెడ్డి చౌరస్తా : జిల్లాలో స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ద్వారా సబ్సిడీ నిధులు మంజూరు అయినట్టు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి బి కేశురాం తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు సహకరించి వారి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. 2015-16ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ శాఖ ద్వారా ఎంపికైన 337 మంది లబ్ధిదారులకు సంబంధిత బ్యాంకు ఖాతాలలో డిసెంబరు చివరి వారంలో నిధులు జమ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ నెల 20లోగా లబ్ధిదారుల యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సంబంధిత బ్యాంకు కో ఆర్డినేటర్లకు, మండల అభివృద్ధి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన లబ్ధిదారుల యూనిట్లు అన్నింటిని గ్రౌండ్ చేసి వాటికి సంబంధించిన యూసీలు, యూనిట్ ఫొటోలను సంబంధిత కార్యాలయానికి అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారులు, బ్యాంకు కోఆర్డినేటర్లు, ఆయా బ్యాంకుల అధికారులు జగదీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

పటాన్‌చెరు రూరల్, నమస్తేతెలంగాణ : పాశమైళారం పారిశ్రామికవాడలోని ఓ ప్రముఖ ఫార్మా పరిశ్రమలో ట్రాక్టర్ డ్రైవర్ రక్తం కక్కుకుని మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తంగి గ్రామ పరిధిలో నివసిస్తున్న మోహన్‌రెడ్డి (45) అనే వ్యక్తి కాంట్రాక్ట్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా గురువారం ఉదయం షిఫ్ట్‌కు పరిశ్రమకు వెళ్లిన మోహన్‌రెడ్డి పరిశ్రమ లోపల ఆకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పరిశ్రమలోనే రక్తంతో కూడిన వాంతులు చేసుకున్నాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో పరిశ్రమ యాజమాన్యం అంబులెల్స్‌లో దవాఖానకు తరలించారు. దవాఖాన వారు మోహన్‌రెడ్డి మార్గమధ్యలోనే మృతిచెందిన్నట్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబసభ్యులు పరిశ్రమలో విషవాయువులు పెంచడంతోనే ఈ దారుణం జరిగిందని ఆరోపిస్తున్నారు. మృతుడి కుటుంబాన్ని పటాన్‌చెరు జడ్పీటీసీ, లక్డారం ఉపసర్పంచ్, బీజేపీ యువ మోర్చ నాయకుడు బాబుల్‌రెడ్డిలు మోహన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి పరిశ్రమ యాజమాన్యం మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

జహీరాబాద్

ntnews.com ntsangareddy.com

మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వం గర్భిణులకు మెరుగైన వైద్యం చేసేందుకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేందుకు ఏఎన్ఎంలు కంప్యూటర్‌లో పేర్లు నమోదు చేయాలని ఉమ్మడి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి జగన్నాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం జహీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో డివిజన్‌లోని ఏఎన్ఎంలకు కంప్యూటర్‌లో వివరాలు నమోదు చేసేందుకు శిక్షణ కల్పించారు. ప్రతి గ్రామంలో ఉన్న గర్భిణి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రతి గ్రామంలో ఉన్న వారి వివరాలు తెలుసుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఏఎన్ఎంకు ప్రభుత్వం మినీ కంప్యూటర్ ఇవ్వడం జరిగిందన్నారు. భార్య, భర్తల వివరాలు నమోదు చేసి గర్భిణీ ఎన్నో నెల..?ఎలాంటి మందులు వాడుతున్నారు. ఎలాంటి పరీక్షలు జరిగాయి. వంటి వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి గర్భిణిల వివరాలు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం అధికారులు వినయ్, అలీబాబా, పూర్ణమ్మలున్నారు

నేటి నుంచి సిద్ధి వినాయక జయంతి ఉత్సవాలు

న్యాల్‌కల్: భక్తుల కోరిన కోర్కెలను తీర్చే హద్నూర్ శ్రీవర సిద్ధి వినాయకుని 218వ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ అధ్యక్షుడు గణపతి దీక్షిత్ గురువారం తెలిపారు. ఈ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వేదఘోష, దీప ప్రజ్వలన, ధ్వజారోహణం, స్వస్తి పుణ్యాహవచనం, స్వామివారికి అభిషేకం, దేవతా ఆహ్వానం, గణపతి హవచనం, 2 గంటలకు యజ్ఞహోమ సమాప్తి, పూర్ణహుతి, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ జయంతి ఉత్సవాలకు భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

కొనసాగుతున్న యోగా తరగతులు

ఝరాసంగం: ఝరాసంగంలోని సంగమేశ్వర డీఈడీ కళాశాలలో హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు యోగా, ద్యానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. గురువారంతో రెండవ రోజుకు చేరిన శిక్షణ తరగతులు ఈ శిక్షణ తరగతులకు ఝరాసంగం, రాయికోడ్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లకు హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థ శిక్షకురాలు అరుణ యోగా, ధ్యానంపై శిక్షణ కల్పించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ ఆరోగ్యం బాగుంటేనే ఆయుష్షు పెరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం సాయత్రం వేళల్లో గంటపాటు ధ్యానం చేయాలని సూచించారు. అంగన్‌వాడీ పాఠశాలలకు వచ్చే చిన్నారులకు, గర్భిణి,బాలింతలకు చక్కని క్రమశిక్షణ ఇవ్వగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది రాము, విశ్వనాథం, శ్రీశైలం, కళాశాల ప్రిన్సిపల్ సుధీర్, ఆయా మండలాల అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు

గ్రామాలసేవలో నిమగ్నమైన విద్యార్థులు

న్యాల్‌కల్: నిత్యం పాఠ్యపుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు గ్రామాల సేవలో నిమగ్నమయ్యారు. జాతీయ సేవా పథకంలో శీతాకాల శిబిరంలో భాగంగా మండలంలోని హద్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గురువారం చాల్కి, ఖలీల్‌పూర్ గ్రామాల్లో శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వలంటీర్లు ప్రధాన వీధుల గుండా ర్యాలీలను నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలు వీధులలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెత్త చెదారాన్ని తొలిగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఆయా గ్రామాల్లో వారం రోజుల పాటు వలంటీర్లు ప్రజలకు అక్షరాస్యత, ఇంకుడు గుంతలు, సంక్షేమ పథకాలు, వ్యక్తిగత ఆరోగ్యం, మూఢ నమ్మకాలు తదితర వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్లు యాదగిరి, రాజేందర్‌లు తెలిపారు. అలాగే గ్రామాల్లో డ్రైనేజీల శుభ్రం చేయడం, పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు శ్రమదాన పనులను చేపట్టానున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోపాల్, రాజేశ్, కళాశాల ప్రిన్సిపాల్ సుదీప్, అధ్యాపకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



చాల్కిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

గొటిగార్‌పల్లిలో గ్రామసభ

కోహీర్: గ్రామజ్యోతి వార్షిక ప్రణాళిక తయారీపై గురువారం మండలంలోని గొటిగార్‌పల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామజ్యోతి క్రియాశీల కమిటీలు, ప్రజా ప్రతినిధులు కలిసి గ్రామాభివృద్ధి కోసం చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. పారిశుద్ధ్యం, తాగు నీరు, విద్య, వైద్యం, హరితహారం, నగదు రహిత లావాదేవీల గురించి కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిక్షణాధికారులు నవీన్‌కుమార్, లక్ష్మయ్య, సర్పంచ్ రాచయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లిస్తేనే ఆదాయం

ఝరాసంగం: ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇంటిపన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లతో గ్రామంలో మౌలిక వసతులు తీర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కారోబార్ ఇస్మాయిల్, గ్రామస్తులు నాగయ్యస్వామి, రబ్బాని, దత్తు తదితరులు ఉన్నారు.

7న జహీరాబాద్‌లో ఉచిత మెగా వైద్యశిబిరం

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: పేదలకు కార్పొరేట్ వైద్య చికిత్సలు అందించేందుకు ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామని టీఆర్ఎస్ నాయకులు షేక్ ఫరీదు తెలిపారు. గురువారం జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో అగర్వాల్ సేవాదల్, బద్రివిశాల్ పన్నాలాల్ పిత్తి ట్రస్టు వారు ఈ నెల 7న నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని వివరించారు. జహీరాబాద్ ప్రాంతంలో ఉన్న పేదలు మెగా వైద్యశిబిరానికి హాజరై ఉచితంగా చికిత్సలు చేయించుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని కేర్ దవాఖానకు చెందిన వైద్యులు రోగులకు పరీక్షలు చేస్తారని తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి 2:30 గంటల వరకు శిబిరం నిర్వహిస్తామన్నారు. కేర్ దవాఖాన, ఎన్‌సీఎస్ దండు ఐ ఇనిస్టిట్యూట్, పనీనీయ డెంటల్ కాలేజీ, జైస్వాల్ దవాఖాన వైద్యులు హాజరై చికిత్సలు చేస్తారని వివరించారు. సమావేశంలో డాక్టర్ స్టాలిన్, టీఆర్ఎస్ నాయకులు బాబీ, రామకృష్ణ, రంజోల్ సత్యనారాయణ, ఓంకార్‌తో పాటు పలువురు ఉన్నారు.


ఉచిత వైద్యశిబిరం కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

కేతకీలో శివస్వాముల దీక్షలు

ఝరాసంగం: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో శివస్వాములు దీక్షలు తీసుకున్నారు. 41 రోజుల పాటు దీక్షలు తీసుకున్న శివస్వాములు మహా శివరాత్రి పండుగ రోజు దీక్షలు విరమణ చేయునున్నారు. గురువారం కేతకీలో మాలధారులకు పూజ, జపమాలతో పాటు సామగ్రిని అర్చకులు అందజేసి పూజలు చేయించారు. శివస్వాములు అమృత గుండంలో పుణ్యస్నానాలు చేసి గర్భగుడిలో పార్వతీసమేత సంగమేశ్వరస్వామికి కుంకుమార్చన, రుద్రాభిషేకం, ఆకుల, అన్నపూజలు తదితర పూజలు చేసి శివస్వాములు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మండపంలో శివస్వాములు భజనలు చేశారు. మహాశివరాత్రి నాడు దీక్ష విరమించనున్నారు.

జహీరాబాద్ తహసీల్దార్ గీత బదిలీ

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: జహీరాబాద్ తహసీల్దార్ గీతను రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారని గురువారం రెవెన్యూ అధికారులు తెలిపారు. మొగుడంపల్లి తహసీల్దార్ రాధాబాయికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.


తహసీల్దార్ గీత

నేడు కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం

న్యాల్‌కల్: మండలంలోని ముంగి గ్రామ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో శుక్రవారం కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ గోదాంలో న్యాల్‌కల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గోదాంలో కంది కొనుగోళ్ల సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సంబంధిత శాఖాధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎండీ. ఫరీదుద్దీన్, జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మారెడ్డి. మండల ఎంపీపీ కమలాబాయి, జడ్పీటీసీ శారధ తదితరులు హాజరవుతున్నారని జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ దామోదర్ రావు, న్యాల్‌కల్ పీఏసీఎస్ ఛైర్మన్ మోహన్‌రెడ్డిలు గురువారం తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కంది కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలన్నారు.


ముంగిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం

మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు ప్రారంభం

న్యాల్‌కల్: మండలంలోని మిర్జాపూర్(బీ), హద్నూర్, హుస్సెల్లి, రేజింతల్ గ్రామాల్లో ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మించేందుకు పనులను ప్రారంభించారు. గురువారం ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఎంఎస్‌డీపీలో భాగంగా టీఎస్ఈడబ్ల్యూఐడీసీ పథకం కింద రూ. 20 లక్షల చొప్పున మరుగుదొడ్డి, మూత్రశాలలను నిర్మిస్తున్నామని సంబంధిత శాఖ డిప్యూటీ ఈఈ అన్సార్‌అలీ, ఏఈ సంగారెడ్డిలు తెలిపారు. ఆయా గ్రామాల్లో వాటిని నిర్మించేందుకు ముగ్గులు వేశామన్నారు. ఒక్కొక్క మరుగుదొడ్డి, మూత్రశాలలను రూ. 5 లక్షల చొప్పున నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న మరుగుదొడ్డి, మూత్రశాలల సమస్యలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు రేణుక, జాహేదాబీ, మోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షుడు షఫీయోద్దీన్, పాఠశాలల ఛైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


నిర్మాణానికి ముగ్గులు పోస్తున్న దృశ్యం

బంగాళ దుంప సాగులో..

మెళకువలు పాటించాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఝరాసంగం: బంగాళదుంప పంటలో అధిక ఉత్పత్తి సాధించాలంటే సాగులో మెళకువలు పాటించాలని ఆత్మ బీటీఎం చరణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బోరెగావ్ గ్రామ శివారులో రైతు పొలంలో బంగాళదుంప పంటపై రైతులకు పొలంబడి నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళదుంప పంటను విత్తే సమయంలో విత్తన శుద్ధి నిర్వహించాలన్నారు. దోమ ఉధృతి అరికట్టడానికి పసుపు రంగు జిగురు ఎరలు పెట్టించాలన్నారు. పంచగవ్య, జీవామృతం తయారీ, వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. రెక్కల పురుగు ఉనికి గుర్తించడానికి ట్రాప్ పెట్టి వివరించారు. బంగాళ దుంప సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత గాయత్రి, ఏటీఎం అజ్మత్, స్వాతి, ఏఈవో రేణుక, రైతులు శంకర్, నర్సింహులు, అమృత్‌పాటిల్, బస్వరాజ్, మల్లన్న, సంగమేశ్, శేఖర్, ప్రకాష్ తదితరులున్నారు.

భూ రికార్డుల్లో తప్పుల సవరణ

ఝరాసంగం: భూ రికార్డుల ప్రక్షాళన పత్రాలను త్వరలో పూర్తి చేయాలనే సంకల్పంతో వీఆర్వోలు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది భూ ప్రక్షాళన సవరణ పత్రాలను సరిచేస్తున్నట్లు తహసీల్దార్ రత్నం తెలిపారు. మండలంలోని 35 రెవెన్యూ గ్రామాలున్నాయన్నారు. అందులో 17553 పట్టాదారులు అందులో ఇప్పటికే 34 గ్రామాల్లో సవరణ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసి పై అధికారులకు నివేదికలు పంపిచేందుకు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. రైతులకు సరైన భూ పత్రాలను అందించేందుకు వీఆర్వోలందరికీ సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 28 గ్రామపంచాయతీలు, 35 రెవెన్యూ గ్రామాల భూమి పూర్తి స్థాయిలో ప్రక్షాళన పూర్తయిందన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ బాలరాం, వీఆర్వోలు మారావు, మైతాబ్, కిష్టయ్య, బిచ్చయ్య, యాదయ్య, ఫక్రుద్దీన్, ఇస్మాయిల్ యాదుల్లా పాల్గొన్నారు.


భూ పత్రాలు సవరిస్తున్న అధికారులు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నేతలు

జహీరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియోజకవర్గ టీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో చైర్మన్‌ను కలసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జంగంగారి సురేశ్, రమేశ్‌పాటిల్, సురేశ్, రమేశ్, సురేశ్, శ్రీనివాస్, బాల్‌రాజ్ సన్నిలున్నారు.


శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు చెబుతున్న నేతలు

అంధులను చిన్నచూపు చూడొద్దు

- జడ్పీ చైర్ పర్సన్ రాజమణి మురళీయాదవ్
- అవయవధానం చేయండి
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జడ్పీ చైర్ పర్సన్ రాజమణి మురళీయాదవ్

సంగారెడ్డి టౌన్ : అంధులను చిన్నచూపు చూడొద్దని జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను నిర్వహించారు. అంతకుముందు జిల్లా పరిషత్ నుంచి జిల్లా కేంద్ర గ్రంథాలయం వరకు ర్యాలీ నిర్వహించి లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మాట్లాడుతూ దివ్యాంగులు ఎంతో విజ్ఞానవంతులని కొనియాడారు. లూయిస్ బ్రెయిలీ అంధుల కోసం ఆరు చుక్కలతో లిపిని కనుగొని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అంధులను ఎవరు కూడా చిన్నచూపు చూడొద్దన్నారు.

అంధుల ప్రదాత లూయిస్ బ్రెయిలీ
– ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

లూయిస్ బ్రెయిలీ అంధుల ప్రదాత అని ఒకరికోకరు ప్రేమను పంచుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దని, సృష్టిలో మనుషులను ప్రేమించాలి తప్ప వస్తువులను కాదన్నారు. కానీ నేటి సమాజంలో వస్తువులను ప్రేమిస్తూ మనుషులను వాడుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. దివ్యాంగులకు సానుభూతి చూపకుండా సహాయం చేయాలన్నారు. మాటలతో కాలయాపన చేయకుండా వికలాంగుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అంధుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని, ఇంతకు ముందు 80శాతం సబ్సిడీతో స్వయం ఉపాధి కోసం రుణాలు అందించడం జరుగుతుందన్నారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ వందశాతం సబ్సిడీతో స్వయం ఉపాధికి రుణాలు అందించేందుకు త్వరలో మార్గదర్శకాలు ఇవ్వనున్నారని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో రాజకీయాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉద్యోగం చేస్తున్న వికలాంగులు సొసైటీని ఏర్పాటు చేసుకుని తాము కాలనీలను ఏర్పాటు చేసుకుంటామని దరఖాస్తు చేసుకుంటే వారికి ప్రభుత్వ భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఎంతో మంది అంధులు ఉన్నారని, వారికి చూపు కలిగించేందుకు మనుషులుగా పుట్టిన ప్రతి ఒక్కరూ తాము చనిపోయిన తర్వాత తమ కళ్లను దానం చేయాలని కోరారు. అంతేకాకుండా తమ అవయవాలను పూర్తిగా దానం చేస్తే ఎంతో మందికి పునర్జీవం కలిగించిన వారతవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. అంతకుముందు ఐసీడీస్ రీజినల్ కో ఆర్డినేటర్ లక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగులు దేవుళ్లతో సమానమని కొనియాడారు. వికలాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఐసీడీఎస్, వికలాంగుల సంక్షేమ శాఖ పీడీ మోతీ మాట్లాడుతూ ప్రపంచంలోని అందరికీ ఉపయోగపడే విధంగా అంధుల కోసం లిపి తయారు చేసిన మహానుభావుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. వికలాంగ సంక్షేమ శాఖ నుంచి వివాహ ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూ. 50వేల నుంచి రూ. లక్షకు పెంచిందన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులకు జనవరి రెండో వారంలో నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత చదువులు చదువుతున్న వారికి ఉచితంగా మోటరు సైకిల్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వయం ఉపాధి 80 శాతం సబ్సిడీతో రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ. 26లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంధులు పాడిన గీతాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భవానీ, ఎంసీహెచ్ ప్రత్యేక అధికారి గాయత్రీ దేవి, జడ్పీటీసీ మనోహర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండల్‌రెడ్డి, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాల్, అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భిక్షపతి, ఉపాధ్యాయుడు మల్లేశం, వికలాంగ అధ్యక్షురాలు జుబేదా, జ్ఞానేశ్వరి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాంరెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నర్సింలు, టీఆర్ఎస్ కంది మండల అధ్యక్షుడు చిల్వరి ప్రభాకర్, మాజీ సీడీసీ చైర్మన్లు మాణిక్యం, ప్రభుగౌడ్, టీఆర్ఎస్ నాయకులు, వికలాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అంధులను సన్మానించి జ్ఞాపికను అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్



అంధులతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

బహిరంగ సభను విజయవంతం చేయండి..

రేపు భారతీనగర్‌లో మంత్రి హరీశ్‌రావు పర్యటన

రామచంద్రాపురం : భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ సొసైటి కార్యాలయ ఆవరణంలో 6వ తేదీన సాయంత్రం 5గంటలకు జరిగే రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు బహిరంగ సభలో డివిజన్ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిలు సూచించారు. గురువారం కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడారు. భారతీనగర్ డివిజన్‌లో రూ. 10.23కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావు, మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. శంకుస్థాపనల అనంతరం ఎల్ఐజీలో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయడంతో పాటు డివిజన్‌లోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు చక్కటి అవకాశమన్నారు. భారతీనగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ముందుకు వెళ్లుతున్నారని పేర్కొన్నారు. ఒకే రోజు రూ. 10.23కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగటం బల్దియాలోనే భారతీనగర్ డివిజన్ మొదటిదన్నారు. మిషన్ భగీరథ కింద భారతీనగర్, ఆర్సీపురం డివిజన్లకు రూ. 86కోట్లు రావడం జరిగిందన్నారు. గతంలో ఎప్పుడు జరుగనంతగా అభివృద్ధి ప్రస్తుతం టీఆర్ఎస్ సర్కార్ హయాంలో జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. అనంతరం కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ 6వ తేదీన డివిజన్‌కు వచ్చే ప్రముఖులకు స్వాగతం పలికేందుకు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని తెలిపారు. డివిజన్‌లో రూ. 10.23 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావుతో శంకుస్థాపనలు చేయించడం జరుగుతుందని, ఆయన ఆశీస్సులతోనే డివిజన్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతూ ముందువరుసలో నిలుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపురం కార్పొరేటర్ అంజయ్య యాదవ్, ఆదర్శ్‌రెడ్డి, నారాయణరెడ్డి, శివయ్య, పరమేశ్‌యాదవ్, బూన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి